ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

బుధవారం 23, జూలై 2025 16 పేజీలు




16వ పేజీలో...

## మోసాలు చేసేవారిని నమ్మకండి

**డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కళావతిబాయి**

**ఖమ్మం జూలై 22, ప్రభాతవార్త:** జిల్లాలో కొంతమంది వ్యక్తులు, కొన్ని స్వచ్ఛంద సంస్థలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ లో పనిచేయుచున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆసుపత్రుల లో కాంట్రాక్ట్ , అవుట్ సోర్సింగ్



**మూడుముక్కలాటలో చిక్కుతున్న హస్తం నేతలు..**

**స్థానిక సంస్థల ఎన్నికల వేళ వివాదాస్పదమవుతున్న కొందరు హస్తం నేతల తీరు**

**పేకాట పై సంచలనంగా నిలిచిన గత ప్రభాతవార్త కథనాలు...**

**పేకాటలో పట్టుబడుతున్న నేతలతో ప్రజా క్షేత్రంలోకి ఎలా వెళ్ళేది అంటున్న ఓ లీడర్...**

**పార్టీ పరువును బజారుకీడుతున్న వారిపై అధిష్టానం ఓ కన్నెయ్యాలంటున్న హస్తం క్యాడర్...**

**ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లడంలో మొహం చాటేస్తున్న నేతల తీరుతో హస్తానికి నష్టమే...**

**ఆ నేతల తీరు..ప్రతిపక్ష పార్టీల చేతికి విమర్శనాస్త్రం ఇచ్చినట్లే...**

**అధిష్టానం దృష్టి సారించాలంటున్నా కార్యకర్తలు...**



2లో..

# పేకాటలో హస్తం నేతల హవా!

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ప్రభాతవార్త :**

అధికారంలో ఉన్నామనే గర్వంతో కొందరు హస్తం నేతలు పినపాక మండల పరిధిలో బహిరంగంగానే మూడుముక్కలాటకు తెరలేపారని ప్రతిపక్ష పార్టీల నుండి పుకార్లు వినబడుతున్నాయి. ఈ క్రమంలోగత కొంతకాలంగా పినపాక మండల పరిధిలో పేకాట ఆడుతున్న పేకాట రాయుళ్లను పోలీసులు హెచ్చరిస్తూనే

**నేడు రేపో అన్నట్టుగా తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు వేగంగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలో పంచాయతీలు,మండల,జిల్లా పరిషత్‌లు,ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానాలను ప్రభుత్వం ఖరారు చేసింది.రాష్ట్రస్థాయిలో,జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు హస్తగతం చేసుకునే దిశగా పావులు కదుపుతూ కాంగ్రెస్ పార్టీ బలాన్ని మరింతగా పెంచే దిశగా కొందరు నాయకులు తీవ్రంగా శ్రమిస్తున్నారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్న పథకాలపైప్రజలలో కాంగ్రెస్ పార్టీపై మరింత నమ్మకం కల్పించే విధంగా అడుగులు వేస్తున్నారు.ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే...స్థానిక సంస్థల ఎన్నికలకు నగరా మోగనున్న వేళ..ప్రజాక్షేత్రంలో చురుకుగా ఉంటూ... రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలును ప్రజలలోకి బలంగా తీసుకువెళ్లే ఈ కీలక సమయంలో కొందరు హస్తం నేతలు జూదాలలో మునిగి తేలుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను బజారుకీడుస్తున్నారు.**




2లో..

# రెస్టారెంట్లపై.. పర్యవేక్షణ కరువు

**కల్తీ ఆహారంతో ప్రజల ఆరోగ్యానికి భంగం**

**విచ్చలవిడిగా డొమెస్టిక్ సిలిండర్ల వాడకం**

**పర్మిషన్లు ఉండవు... జీఎస్టీలు కట్టరు**

**మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం**

**అటువైపు కన్నెత్తి చూడని ఫుడ్ ఇన్‌స్పెక్టర్**

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న రెస్టారెంట్‌లు

**కొత్తగూడెం, ప్రభాతవార్త:** ఉరుకులు పరుగుల జీవితంలో చాలామంది బయట ఫుడ్కే ప్రాధాన్యమిస్తున్నారు. మరికొందరు వీకెండ్ సమయాలతో పాటు ఏదో ప్రత్యేక సందర్భంలో హోటల్కు క్యూ కడుతున్నారు. ఇంకొందరు ఇంట్లో వండుకునేందుకు సమయం ఉన్నా బయట ఫుడ్ని తినేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో రెస్టారెంట్లకు భారీగానే గిరాకీ పెరుగుతోంది. ఇంటి ఫుడ్ని తీసుకోవడం మాని.. బయట ఫుడ్ లాగించేస్తున్నారు. దీన్ని అవకాశంగా మలుచుకుని హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర తోపుడు బండ్ల నిర్వాహకులు రెచ్చిపోతున్నారు. కుళ్లి, పాచిపోయిన ఆహార పదార్థాలను రోజుల తరబడి ఫ్రిడ్జ్ నిల్వ



16వ పేజీలో...

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**భూ సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు**

**రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో నాణ్యమైన భోజనం అందేలా చర్యలు**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య లేకుండా చర్యలు**

**బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి పటిష్ట కార్యాచరణ**

**ఖమ్మం, జూలై 22, ప్రభాతవార్త** ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి,

# పేకాటలో హస్తం నేతల హవా

(మొదటి పేజీ తరువాయి..)

ఉన్న ఆ నేతల తీరు మారడం లేదనే పుకారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో కూడా చక్కర్లు కొడుతోంది. మంగళవారం పేకాట రాయుళ్ళ అరెస్టు చేసిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఘటనలో 8 మంది వ్యక్తులను అదుపులో తీసుకొని, వారి నుండి 46,500 రూపాయల నగదు, 8 చరవాణిలను అదుపులో తీసుకొని కేసు నమోదు చేసినట్టు సమాచారం. వీరిలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన పెద్ద తలకాయలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ కోసం ఆహోరాత్రులు కష్టపడుతున్న నేతలు కొందరైతే, పార్టీ పేరును అడ్డం పెట్టుకొని పబ్బం గడుపునే నేతలు కొందరున్నారని ఆ పార్టీలోనే గుసగుసలు వినవడుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో పేకాటలో పట్టుబడుతున్న కొందరు కాంగ్రెస్ నేతల తీరు... ప్రతిపక్ష పార్టీల చేతికి విమర్శనాస్త్రం ఇచ్చినట్లే అని నిక్కర్చయిన కాంగ్రెస్ క్యాడర్ ఒకింత కోపంగానే ఉంది. కొందరు నేతలు నోటి దురుసు కారణంగా క్యాడర్ దూరం అయ్యే అవకాశం ఉన్నట్టు వినికిడి. పేకాట వంటి జూదాలలో మునిగితేలుతున్న నేతలపై నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డిసిసిబి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర అటవీశాఖ అభివృద్ధి చైర్మన్ పోదెం వీరయ్య, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులుపొంగులేటి. శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు కొంత కఠినంగా వ్యవహరించి, క్రమశిక్షణగా ఉంచగలిగితే రాబోయే ఎన్నికలలో పార్టీ కోసం, ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ జెండా మోసే నాయకులు ప్రజా క్షేత్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తలెత్తుకు తిరిగి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాది వేయడానికి అవకాశం ఉందని కాంగ్రెస్ కార్యకర్తలు అంటున్నారు.

# రెస్టారెంట్లపై పర్యవేక్షణ కరువు...

(మొదటి పేజీ తరువాయి..)

చేసి తర్వాత దాన్నే వేడిచేసి వడ్డించేస్తున్నారు. దీన్ని గుర్తించక ఆహారప్రియులు ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. బయట దొరికే ఆహారం.. అనర్థాలపై ఓ లుక్కేయండి.

**- సుచీ శుభ్రత కరువే..**

బడా, చోటా మోటా వ్యాపారులు ఇష్టానుసారంగా ఏర్పాటు చేసిన టిఫిన్ సెంటర్లు, హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లలో నాణ్యత మాట దేవుడెరుగు. కనీసం సుచీ శుభ్రతను కూడా పాటించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసే హోటళ్లు, టిఫిన్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లుసంబంధిత శాఖల నుంచి అనుమతి పొందిన తర్వాతనే ఏర్పాటు చేయాల్సి ఉండగా నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. ఇప్పటివరకు ఉన్న టిఫిన్ సెంటర్లు, హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కూడా చాలావరకు మున్సిపల్ అనుమతులు లేకుండానే కొనసాగుతున్నట్లుగా తెలుస్తోంది. అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంతోనే వ్యాపారులు ఇష్టానుసారంగా ఏర్పాటు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తున్నారు.

**- కల్తీ నూనెలు, పదార్థాల వాడకం...**

హోటళ్లు, రెస్టారెంట్లు, మిఠాయి దుకాణాలతో పాటు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కల్తీ నూనెలు, కల్తీ ఆహార పదార్థాలను వాడుతూ వినియోగదారుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. ఇటు మునిసిపాలిటీ అధికారులతో పాటు అటు ఆహార కల్తీ నిరోధక శాఖ అధికారుల తనిఖీలు అంతంత మాత్రమే ఉండడంతో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల, హోటళ్ల నిర్వాహకులు కల్తీకి అడ్డు, అదుపు లేకుండా పోయింది. కల్తీ వంట నూనెలతో పాటు టెస్టింగ్ పౌడర్, తదితర పదార్థాలను కూడా వాడుతూ ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారు.

**- పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయ్...**

జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా ఆహార పదార్థాల విక్రయ కేంద్రాలు, రెస్టారెంట్లు వెలుస్తున్నాయి. చిన్నపాటి జంక్షన్లలో కూడా నాలుగైదు తోపుడు బండ్లపై ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, అనుమతులు లేకుండా రెస్టారెంట్లు నిర్వహిస్తున్నారు. ఒకింత పెద్ద జంక్షన్ అయితే ఏకంగా పదుల సంఖ్యలో ఆ తరహా సెంటర్లు వెలుస్తున్నాయి. అంతేకాకుండా చిన్నపాటి గదులను అద్దెకు తీసుకుని మరీ పకోడీ, టిఫిన్ షాపులు, న్యూడిల్స్, పానీపూరి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. పెద్దపెద్ద రెస్టారెంట్లు, హోటళ్లు అయితే పదుల సంఖ్యలోనే కనిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల మేరకు ఏడాదిలో రూ.12 లక్షల ఆదాయం వచ్చే హోటళ్లు, రెస్టారెంట్లు రూ.2 వేలు చెల్లించి తమ లైసెన్సులు ఏటా రెన్యూవల్ చేయించుకోవాలి. ఏడాదిలో రూ. 12 లక్షల్లోపు ఆదాయం సంపాదించే చిన్నపాటి దుకాణాలు నిర్వహించే వారు ఏడాదికి రూ.500 చెల్లించి లైసెన్సులు రెన్యూవల్ చేసుకోవాలి.

**- కఠినంగా చట్టాలు...**

ఆహార భద్రత ప్రమాణాల 2006 సెక్షన్ 37 చట్టం మేరకు కల్తీ ఆహార పదార్థాలను తయారు చేసే వారిని తనిఖీ చేసే పూర్తి బాధ్యతలను ఫుడ్ సేఫ్టీ అధికారులకు అప్పగించారు. సెక్షన్ 41 ప్రకారం కల్తీ చేసే వారిపై కేసులు, సీజ్ లాంటి చర్యలు చేపట్టవచ్చు. 2011 నుంచి వివిధ శాఖలకు అనుబంధంగా ఉన్న ఫుడ్ సేఫ్టీని విభజించి ఇతర శాఖలతో సంబంధం లేకుండా ప్రత్యేక ఫుడ్సేఫ్టీ విభాగంగా మార్చారు.

**- చికెన్..**

జిల్లాలో చికెన్ వినియోగం బాగా పెరిగింది. రుచిగా ఉండడంతో వీలు దొరికినప్పుడల్లా లాంగిచేస్తున్నారు. అయితే ఒకసారి తయారు చేసిన చికెన్ను మరోసారి వేడిచేసి తినకూడదు. మళ్లీ వేడిచేయడం వల్ల చికెన్లో హానికరమైన బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. అలాగే చికెన్ను సరిగ్గా నిల్వ చేయకపోయినా చెడిపోతుంది. ఏదైనా బ్యాక్టీరియాను చంపడానికి కనీసం 75 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద వేడిచేయాలి. రెండోసారి వేడి చేసిన చికెన్ తింటే అనారోగ్య సమస్యలు తప్పవు. నూనెను మళ్లీ వేడి చేయకూడదు. అలాచేయడం వల్ల ఫ్రీ రాడికల్స్ అనే హార్ముల్ కాంపౌండ్స్ ఏర్పడతాయి. ఇవి అనేక అనారోగ్య సమస్యలకు దారితీస్తాయి. ఇన్ఫ్లమేషన్, ఆక్సీకరణ ఒత్తిడి వంటి సమస్యలకు కారణమవుతాయి.

**- కొరవడిన నిఘా, తనిఖీలు...**

హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఎప్పటికప్పుడు ఫుడ్ సేఫ్టీ అధికారులు, మున్సిపాలిటీకి చెందిన శానిటేషన్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ కల్తీ ఆహార పదార్థాలతో పాటు శుభ్రత పాటించని హోటళ్ల పై కేసులు నమోదు చేస్తూ జరిమానాలు విధిస్తే నాణ్యమైన ఆహార పదార్థాలు ప్రజలకు అందుతుండేవని భావిస్తున్నారు.

అయితే ఇవేమీ అధికారులు పట్టనట్టు వ్యవహరించడం వల్లనే వ్యాపారులు కల్తీకి అడ్డూ అదుపు లేకుండా పోయింది. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంతో పాటు చుట్టుపక్కల మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో గల టిఫిన్ సెంటర్లు, హోటల్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఎప్పుడో ఒకసారి చుక్క తెగిపడినట్లుగా లేదా అధికారులకు గుర్తుకు వచ్చినప్పుడు తనిఖీలు చేసి మమా అనిపిస్తున్నారే తప్ప వారి పై కేసులు నమోదు చేయడం, భారీ ఎత్తున జరిమానాలు విధించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

# ప్రభుత్వ ప్రగతికి ప్రచారం కల్పించాలి

## -వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన మంత్రి పొంగులేటి

మహబూబాబాద్ టౌన్, జూలై22, (ప్రభాతవార్త):



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాటి నుండి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి వాటిని ప్రచారం చేయడంలో వెనుకవడ్డామని ప్రభుత్వం సాధించిన ప్రగతికి విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామన్నారు. చేసిన పనులను సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నామన్నారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్ల అధికారంలో ఉన్న సమయంలో చేయని పనులను కూడా చేసినట్లు ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టారన్నారు. ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లాస్థాయిలో పౌరసంబంధాల శాఖ అధికారులదేనని ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ నుండి జిల్లా పౌరసంబంధాల అధికారి పి.రాజేంద్రప్రసాద్, సిబ్బంది రాము పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలి

గూడూరు, జూలై 22, ప్రభాతవార్త



గూడూరులో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మండలానికి చెందిన పలువురు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్‌ను వారు మంగళవారం మచ్చర్ల శివారులోని అతని ఇంటి వద్ద కలిసి వినతిపత్రం అందజేసారు. ఏజెన్సీ ప్రాంతాలుగా ఉన్న గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలను పరిగణనలోకి తీసుకొని గూడూరు కేంద్రంగా ఈ కోర్టును ఏర్పాటు చేస్తే కక్షిదారులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ మూడు మండలాలకు సంబంధించి మహబూబాబాద్ కోర్టులో రెండు వేలకు పైగా కేసులు నడుస్తున్నాయని, కొత్తగూడ, గంగారం మండల ప్రజలు కోర్టు పనుల నిమిత్తం మహబూబాబాద్ వెళ్లాలంటే దూర భారాన్ని భరించాల్సి వస్తున్నదని వారు పేర్కొన్నారు. ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యం దృష్ట్యా కేంద్ర న్యాయశాఖ, రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రీ ద్వారా మండల కేంద్రంలో జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని వారు హుసేన్‌నాయక్‌ను అభ్యర్థించారు. మండలానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు చెల్పూరు వెంకన్న, వాంకుడోతు మోతీలాల్, భూక్య వెంకన్న, బానోతు రామన్ననాయక్, అడ్వకేట్ భూక్య సురేష్‌నాయక్‌లు ఉన్నారు.

# డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజెను సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ బ్యూరో, (ప్రభాతవార్త):

యువత డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ-ప్రైడ్ పథకం ద్వారా జిల్లాలోని షెడ్యూల్ క్రైబ్ 24మందికి రూ.82.40లక్షలు, షెడ్యూల్ క్యాస్ట్(ఎస్సి)-2)7.28లక్షలు మొత్తంగా 89.67లక్షల నిధుల కేటాయింపు కోసం కమిటీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం 26మంది ఎస్సి, ఎస్టి లబ్ధిదారులకు సబ్సిడీ రాయితీ మంజూరు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ గేట్ వే



ఆఫ్ ఆడాప్ట్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ పథకంలో నూతనంగా ప్రవేశపెట్టడం జరిగిందని అందుకు కావాల్సిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డిట్ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ పథకం పోస్టర్‌ను ఆవిష్కరించారు. డిఆర్‌డివో మధుసూ దనరాజు, అధికారులు శ్రీమన్నారాయణ, దేశిరాం, శ్రీనివాసరావు, జైపాల్‌రెడ్డి, యాదగిరి, రజిత, సాయిరాం, వెంకటరమణ, సుభాష్ పాల్గొన్నారు.

# ఈనెల 24న కేయుకు

# తెలంగాణ విద్యాకమిషన్ రాక!

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 22 (ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీని ఈనెల 24న సందర్శించనున్న రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ముందుగా ప్రకటించిన తేదీ ఈనెల23 (బుధవారం)కు బదులుగా, రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి 24(గురువారం) న కాకతీయ యూనివర్సిటీకి రానున్నట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే సమావేశం ఉదయం 10:30గంటల నుంచి మధ్యాహ్నం 1:30గంటల వరకు విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో జరుగుతుందని ఆయన వెల్లడించారు. ముందస్తుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం విద్యార్థి, విద్యార్థిసంఘాలు, ఉద్యోగ సంఘాలు, పరీక్షల నియంత్రణ అధికారి, విభాగాల అధిపతులు, డీన్స్, యూనివర్సిటీ ప్రిన్సిపాల్‌లు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, ఇతర స్టేక్‌హోల్డర్లు కేటాయించిన సమయానికి హాజరుకావాలని కోరారు.

# రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తప్పవు

- దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలి

- ఆగస్టు 15 నాటికి వీలైనన్ని భూ సమస్యలు పరిష్కరించాలి

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏ సమస్యా రాకూడదు

- లబ్దిదారులకు దగ్గరలోని ఉచిత ఇసుక ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో .... రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**కొత్తగూడెం, జూలై 22 – ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పకడ్బందీగా అమలు చేయాల్సి న బాద్యత జిల్లా కలెక్టర్లదేనని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నాడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలో చీఫ్ సెక్రటరీ కార్యాలయం నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారనే సమాచారం ఉందని ఇది పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు.

రెవెన్యూ సదస్సుల్లో 8.65లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్ , అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా వీలైనన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచిచూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్దం చేసుకోవాలన్నారు. జిల్లాల్లోని అసైన్డ్‌ల్యాండ్, లబ్దిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్లకు సూచించారు.

దరఖాస్తుల సంఖ్యను తగ్గించుకోవడానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరించకూడదని, తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈనెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జీపీవోలకు , జె ఎన్ టి యు ఆధ్వర్యంలో లైసెన్స్‌డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను చేసుకొని పకడ్బందీగాపరీక్ష నిర్వహించాలన్నారు.

- ఇంటి నిర్మాణంలో పేదవాడికి ఏ సమస్య రాకూడదు...

పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమ్మెంట్, స్టీల్ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏ సమస్య రాకుండా చూడాలని అలాగే ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన



ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని , ఇది సరైన విధంగా లబ్దిదారులకు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్దిదారులపై రవాణా భారం అధికంగా పడకుండా వీలైనంత దగ్గరలో ఇసుక అందేవిధంగా చూడాలన్నారు. బేస్‌మెంట్ నిర్మాణం కోసం అక్కడక్కడ అందుబాటులో ఉన్న మట్టిని తీసుకెళ్తున్న లబ్దిదారులపై పోలీసులు కేసులు నమోదుచేయడం సరైన చర్య కాదని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్1, ఎల్2, ఎల్3 జాబితాలతో సంబంధం లేకుండా నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నాకూడా ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని అయితే సాంకేతిక సమస్యలతో కొంతమంది లబ్దిదారుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదని ఇటువంటి సమస్యలను ముందుగానే గుర్తించి లబ్దిదారునికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. 2 బిహెచ్‌కే ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైన లబ్దిదారులకు కేటాయించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూభారతి చట్టం 2025 అమలులో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు ఒకవేళ తిరస్కరణకు గురైతే దానికి గల కారణాలను పొందుపరచాలని అధికారులను ఆదేశించారు. ఐదు రోజుల్లో రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల పూర్తి వివరాలు నివేదికలు అందజేయాలన్నారు. ఆగస్టు 15 నాటికి జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరై నిర్మాణం మొదలు పెట్టని వారిని గుర్తించి త్వరితగతిన నిర్మాణాలు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ నిన్న నిర్మాణానికి అవసరమైన సిమెంటు, స్టీలు ధరలు నియంత్రించాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దసలవారీగా డబ్బులు జమ అయ్యే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అలసత్వం ప్రదర్శించరాదని అధికారులను హెచ్చరించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వనమహోత్సవ లక్ష్యాలను త్వరితగతిని పూర్తి చేయాలని అటవీ శాఖ అధికారులు సహకారంతో విస్తృతంగా తాటి చెట్లు నాటే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, పిడి హౌసింగ్ రవీంద్రనాథ్, షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా , విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, ఎక్సైజ్ సూపరెంటెంట్ జానయ్య, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.



## ఫేక్ ఐడీలతో మోసగించిన యువకుడు హరీష్ అరెస్ట్

- సిఐ బి.తిరుపతిరెడ్డి, ఎస్సై బి.సాయికుమార్

**కామేపల్లి, జూలై 22 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెంది నయువకుడు గడబోయిన హరీ ష్ ను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించినట్లు కారేపల్లి రూరల్ సిఐ బి.తిరుప తి రెడ్డి, కామేపల్లి ఎస్సై బి. సాయికుమార్ మంగళవారం తెలిపారు. వాటర్ ప్లాంట్ ను నడుపుతున్న హరీష్ కొంత కాలంగా తన మొబైల్ నుండి నకిలీ ఐడీ కార్డులను సృష్టించి అందమైన అమ్మాయి ల ఫోటోలతో గుర్తింపు కార్డులను తయారు చేయించుకొని, యూజర్ ఐడి, ఇనిస్ట్రాగ్రామ్ లలో అమ్మాయిలు ఫోటోలను డిపి గా పెడుతూ ఫేక్ ఐడి లను క్రియేట్ చేస్తూ సోషల్ మీడియా ద్వారా తనకు ఎవరూ లేరు అంటూ చదువులకు, ఫీజులకు డబ్బు సహాయం కావాలంటూ వేరే వాళ్ళ బ్యాంక్ అకౌంట్ ఖాతాలను వారికి తెలియకుండానే ఎకౌంటుకు తన మొబైల్ నెంబర్ ని యాడ్ చేసి వారం వారం ఐడీలను మారుస్తూ సోషల్ మీడియాలో అమ్మాయిల మాదిరిగానే వాయిస్ రికార్డులను పెడుతున్నాడని తెలిపారు. డబ్బుల కొరకు బాధపడుతు న్నట్లుగా అమ్మాయిల పేర్లతో చాట్లు చేసి సుమారు 200 మంది వరకు ఫేక్ యూజర్ ఐడి లను క్రియేట్ చేసి రిక్వెస్ట్ ల మెసేజ్ లు పెట్టగా వాటిని చూసినవారు సహాయంగా సుమారు 215 మంది నుండి రూ.4 లక్షల వరకు పంపించా రని తెలిపారు. జలసాలకు అట్టి డబ్బులను వాడుకున్నాడని తెలిపారు. అతని వద్ద నుండి మోసపూరితంగా వచ్చిన డబ్బులతో కొనుగోలు చేసిన 3సెల్ ఫోన్ లు, బజాజ్ పల్సర్ బైక్, ట్రాలీ ఆటోను స్వాధీనం చేసుకుని సీజ్ చేసి హరీష్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించినట్లు సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై సాయికుమార్ తెలిపారు. మోసపూరిత చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

# నేరాలు-దారుణాలు

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు....

- వ్యక్తి నుంచి ఏడున్నర కేజీల గంజాయి, మోటార్ సైకిల్ స్వాధీనం..

- గంజాయి విక్ర ఇస్తున్న వ్యక్తులపై పోలీసులు కన్నెర్ర..

**సత్తుపల్లి జులై 22 ప్రభాతవార్త :**



ప్రభుత్వ నిషేధిత గంజాయి విక్రయించే అక్రమార్కులపై పోలీసులు కన్నెర్ర చేశారు. గత మూడు రోజుల క్రితం ఇద్దరు వ్యక్తుల్ని పట్టుకొని కేసు వారి దగ్గర కొంత గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయగా, తాజాగా మంగళవారం సత్తుపల్లి పట్టణంలోని పారస్ట్ అర్బన్ పార్క్ వద్ద పోలీసులు పెట్రోలింగ్లో ఒక వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుంచి ఏడున్నర కేజీలు గంజాయి మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ స్టేషన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కల్లూరు ఏసిపి ఏ రఘు వివరాలు వెల్లడించారు. సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో ఎస్సై పి ప్రదీప్ సిబ్బందితో వేంసూర్ రోడ్డులో ఫారస్ట్ అర్బన్ పార్క్ వద్ద మంగళవారం ఉదయం వాహనాల తనిఖీ చేస్తుండగ, సత్తుపల్లి బస్ స్టాండ్ వైపు నుండి ఒక వ్యక్తి మోటార్ సైకల్ పై వస్తూ వాహన తనిఖీ చేయు పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా పోలీసు వారు పట్టుకొని అట్టి 17 సం॥లు బలుడును పట్టుకొని ఆపి పంచుల సమక్షం లో విచారించగా, అతను చెడు వ్యసనలకు అలవాటుపడి సులువుగా డబ్బులు సంపాదించాలని, గంజాయి కొనుక్కొని వచ్చి వాటిని చిన్న ప్యాకెట్స్ గా చేసి పాకెట్ ను 500 రూపాయలకు కావలసిన వారికి అమ్ముతూ వచ్చిన డబ్బులు తన జలసాలకు ఖర్చు చేస్తున్నాడని అన్నారు. తన స్నేహితులతో కలసి డబ్బులు లేనప్పుడల్లా మోటార్ సైకల్ దొంగతనాలు చేసుకొని మోటార్ సైకల్ ను తీసుకొని ఒరిస్సా రాష్ట్రం లోని ఒక వ్యక్తి వద్దకు వెళ్ళి గంజాయి కొనుక్కొని తీసుకొని వచ్చి పీల్చుతూ, అమ్ముచూ వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవాడు. అదేవిధముగా సోమవారం సూర్యపేట, మధిర కు చెందిన ఇద్దరు స్నేహితులతో కలసి మళ్ళీ గంజాయి కొనుగోలు చేయుటకు ఏలూరులో, విజయవాడ లో దొంగతనము చేసిన మోటార్ సైకల్ ను వేసుకొని ముగ్గురు కలసి ఒరిస్సా రాష్ట్రం లోని ఒక వ్యక్తి వద్దకు వెళ్ళి 71/2 కేజీల గంజాయిని కొనుగోలు చేసి విజయవాడ లో దొంగతనం చేసిన మోటార్ సైకల్ అతనికి ఇచ్చి, మిగిలిన ఏలూరు నుండి దొంగతనము చేసుకొని వచ్చిన మోటార్ సైకల్ పై ముగ్గురు వస్తే పోలీసు లకు అనుమానం వస్తుందని సూర్యపేట, మధిర కి చెందిన ఇద్దరు వ్యక్తులు పట్టుబడతాము అని వాళ్ళలో సూర్యపేట, మధిర కు చెందిన ఇద్దరు బస్సులో వెళ్ళి సత్తుపల్లి లో ఉంటాము అనుకోగా, మైనర్ బాలుడు మోటార్ సైకల్ పై గంజాయి తీసుకొని సత్తుపల్లి బస్ స్టాండ్ కు రాగా అక్కడ మిగిలిన ఇద్దరు కనిపించక పోవడం తో వాళ్ళు ఇంటికి వెళ్ళి ఉంటారని మైనరు బాలుడు తన మోటార్ సైకల్ పై గంజాయితో వస్తుండగా వేంసూర్ రోడ్డులో ఫారస్ట్ అర్బన్ పార్క్ వద్ద వాహనాల తనిఖీ చేయుచుండగా వారిని చూసి పారిపోతుండగా పోలీసులు పట్టుకున్నారు. అక్కడ మైనర్ బాలుడు దొరకగా, అతని వద్ద నుండి 7.560 గ్రాములు గంజాయిని, ఒక మోటార్ సైకల్, స్వాదీనపరచుకొని వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీబీ రఘు తెలిపారు. సమావేశంలో సీఐ శ్రీహరి, ఎస్సై ప్రదీప్ ఉన్నారు.

## పేకాట రాయుళ్ళ అరెస్ట్

***పినపాక ప్రభాతవార్త, జూలై 22:*** పేకాట రాయుళ్ళ అరెస్టు చేసిన ఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. ఏడుల్ల బయ్యారం ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక ఇ బయ్యారంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్న విషయం తెలుసుకోని ఘటన స్థలానికి చేరుకొని దాడి చేయగా 8 మంది వ్యక్తులను అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 46,500 రూపాయల నగదు, 8 సెల్ఫోన్ లను అదుపులో తీసుకొని కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా జుదాలు ఆడిన, కోడిపందాలు, పేకాట ఆడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సురేష్ హెచ్చరించారు.

# ఘనంగా ముత్యాలమ్మ జాతర మహోత్సవం

**-ప్రత్యేక ఆకర్షణగా బేతాళ సెట్ తరలిన భక్తజనం...**
**-హోరెత్తిన అమ్మవారి గదె ప్రాంగణం**



దుమ్ముగూడెం,ప్రభాతవార్త : మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో గల గ్రామదేవతల జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. జాతర తుదిఘట్టమైన శ్రీ ముత్యాలమ్మ వారి జాతర మహోత్సవం భక్తుల జయ జయ ధ్వనుల నడుమ కన్నుల పండగల నిర్వహించారు. మంగళవారం ఉదయం అమ్మవారి పూజ మందిరం వద్ద అమ్మోరు తల్లులు ముఖానికి పసుపు రాసుకొని ఎర్రటి కుంకం బొట్టుగా పెట్టుకొని కాళ్లకు పారాణి



పెట్టుకుని చేతిలో వేపాకు రెబ్బలతో నృత్యాలు చేశారు. అమ్మోరు తల్లులకు 108 నిండు నీళ్ల బిందెలతో మంగళ స్నానం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి శ్రీ ముత్యాలమ్మ వారి ప్రతిరూపాలైన దేవర బాలలు అఖండ జ్యోతిని శిరస్సున ధరించి గ్రామ పురవీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా వెళ్లారు. ఈ సందర్భంగా భక్తులు తమ ఇంట ముందరకు వచ్చిన అమ్మవారికి ప్రత్యేకంగా పూజలను నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుంచి



అమ్మవారిని ఊరేగింపుగా భక్తుల సందడి నడుమ కోలాహలంగా అమ్మవారి వృక్షం వద్దకు తోడుకొని వెళ్లారు. అమ్మవారి చెట్టు వద్ద ప్రత్యేకంగా పూజలను చేసి భక్తులు మొక్కులను చెల్లించుకున్నారు.జాతర మహోత్సవానికి జాతర కమిటీ వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి బేతాళ సెట్ ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా కాళికామాత అవతారం నుంచి సకల దేవతల అవతారాలను వారు ధరించి భక్తులను అలరించారు.

**-భక్తుల సందడితో అమ్మవారి గద్దె ప్రాంగణం..**

ముల్లోకాలు ఏలే తల్లికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించేందుకు భక్తులు అత్యధిక సంఖ్యలో బారులు తీరారు. అమ్మవారి దర్శనార్థం భక్తులు పోటెత్తారు. ఒకవైపు మేళ తాళాలు, డప్పు వాయిద్యాలు... మరోవైపు బాణాసంచా కాల్చివేత, చిన్నారుల చిందులు... మధ్యలో బేతాళ సెట్ జాతరకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.




## భద్రాద్రి దేవస్థానం నందు శ్రావణశుక్రవారాల్లో సహస్రనామ కుంకుమార్చన

**-పవిత్రోత్సవాల సందర్భంగా నిత్యకళ్యాణాలు రద్దు**

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం నందు శ్రావణ మాసంలో ఆగష్టు 8వ తేదీ శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతం సందర్భంగా శ్రీస్వామి వారి నిత్యకళ్యాణాలు నిర్వహించే బేడా మండపం వద్ద సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు సామూహిక సహస్రనామ కుంకుమార్చన జరుపబడునని దేవస్థాన అధికారులు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. పూజలో పాల్గొనే భక్తులు రూ.200ల టిక్కెట్ రుసుము చెల్లించి పూజల్లో పాల్గొనాలని కోరారు. అదేవిధంగా ఆగష్టు 04వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరిగే పవిత్రోత్సవాల జరుగుతున్నందున ఆగష్టు 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు శ్రీస్వామి వారి నిత్యకళ్యాణాలు జరుపబడవని పేర్కొన్నారు.

## విద్యార్థులకు పోలీసుల అవగాహన సదస్సు



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలోని మదర్ తెరిసా డిగ్రీ కళాశాలలో టౌన్ పోలీస్ శాఖ వారి అవ గాహన కార్యక్రమం స్థానిక మదర్ తెరిసా డిగ్రీ కాలేజ్ నందు సైబర్ క్రైమ్, ఫ్రెండ్లీ పోలీసింగ్ , రోడ్డు భద్రత, మత్తు పదార్థాలు వాటి ప్రభావం, కెరియర్ గైడెన్స్ పై, అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ... మంచి నడవడిక క్రమశిక్షణ, ఉన్నత విలువలు, కలిగి ఉన్నట్లయితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ వెంకటేశ్వరావు, కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరావు, అధ్యాపక బృందం డైరెక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు.

## రైతులకు కావాల్సినన్ని యూరియా కట్టలు ఇవ్వాలి

**-సీపీయం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు**



సారపాక, ప్రభాతవార్త : రైతులకు కావాల్సినన్ని యూరియా కట్టలు ఇవ్వాలని సీపీయం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బూర్గంపాడు సొసైటీ ఆఫీస్ దగ్గర రైతులు గుమ్మ గుడి ఉంటున్నారని, వారి సమస్యలను సీపీయం బృందం ఆరా తీయడం జరిగిందని పేర్కొన్నారు. యూరియా కట్టలు ఎకరానికి ఆరు కట్టలు అవసరం వస్తుందని, నాలుగు ఎకరాలు భూమి ఉన్న రైతులకు ఒకరోజు 5 కట్టలు ఇచ్చి మళ్లీ 20 రోజుల తర్వాత రావాలని చెపుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి ఒకటి నుండి రెండు నుండి మూడు కట్టల వరకు పంట చేతికి వచ్చే లోపులో వేయాల్సిన అవసరం ఉందని, ఎకరానికి ఆరు కట్టలు పడుతుందంటే నాలుగ ఎకరాలకు 24 కట్టలు ఆ రైతుకి అవసరం పడుతుందని, కానీ ఇప్పుడు ఇచ్చే దాంట్లో కూడా కోత పెట్టి మళ్లీ తర్వాత ఇస్తామని చెప్పడం అభ్యంతరకమని అన్నారు. కావున రైతులను క్యూలైన్లలో నిలబెట్టి ఇబ్బందులకు గురిచేయడం సబబు కాదని, త్వరిత గతిన కావాల్సినన్ని యూరియా కట్టలు ఇవ్వాలని కోరారు.

## గిరిజన గురుకులంలో జరిగిన ఘటనపై పునర్విచరణ జరపాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో ప్రిన్సిపల్, డిప్యూటీ వార్డెన్ సస్పెండ్‌పై పునర్విచారణ జరిపించాలని సదరు కళాశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు టీ.చంద్రశేఖర్, కార్యదర్శి పాయం భద్రయ్యలు మంగళవారం ఐటిడిఏ ఏపీవో (జనరల్)కు వినతిపత్రం సమర్పించారు. భద్రాచలం గిరిజన గురుకులంలో కిచిడిలో పురుగులు వచ్చాయని గమనించి విద్యార్థినిలు ప్రిన్సిపల్ దృష్టికి తీసుకురావడం జరిగిందని, వెంటనే స్పందించిన ప్రిన్సిపల్ ఆహారాన్ని పరిశీలించి, విద్యార్థినిలకు వడ్డించకుండా, బిస్కెట్లు, రాగి మాల్ట అందించడం జరిగిందని, ఆ తరువాత మళ్ళీ అల్పాహారాన్ని మరలా చేయించి పిల్లలకు వడ్డించారని ఏపీవోకు వివరించారు.తక్షణమే ఆ పురుగులు పట్టిన బియ్యాన్ని జీసీసీకు అందించారని వెల్లడించారు. ఈ విషయంలో ప్రిన్సిపల్, వార్డెన్‌కు ఎటువంటి అలసత్వం ప్రదర్శించలేదని, కాగా ఈ విషయాన్ని బయటకు తీసుకుని వచ్చి రాద్ధాంతం చేసిన మహిళా ఉద్యోగిపై చర్యలు తీసుకుని విచారణ జరిపించాలని, కళాశాల పరువు, ప్రతిష్ట దెబ్బ తీయడమే కాకుండా నిజాయతీ నిబద్ధతతో పనిచేసే ప్రిన్సిపల్, వార్డెన్‌ల సస్పెండ్ చేసేందుకు పావులు కదిపి తప్పుడు సమాచారాన్ని బయటకు పంపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జరిగిన ఘటనలపై పూర్తిస్థాయి సమగ్ర విచారణ జరిపించి ప్రిన్సిపల్, వార్డెన్‌ల సస్పెన్షన్ ఎత్తివేయాలని విన్నవించారు.

## కామ్రేడ్ వి.ఎస్.అచ్చుతానందన్ జీవితం నేటి తరానికి ఆదర్శం

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త : కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం సీనియర్ నాయకులు, కమ్యూనిస్టు యోధుడు అమర జీవీ కామ్రేడ్ వి.ఎస్. అచ్యుతానందన్ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబులు అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ అచ్యుతానందన్ సంతాప సభ జరిగింది. ముందుగా కామ్రేడ్ అచ్యుతానందన్ చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు ఎంవిఎస్ నారాయణ, నాదెళ్ల లీలావతి సంయుక్తంగా పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ... కేరళలో వామపక్ష కూటమిని ముందుకు నడిపే దానిలో కీలకపాత్ర పోషించారని, కామ్రేడ్ అచ్యుతానందన్ గొప్ప పరిపాలన దక్షకుడని, ప్రజాసేవకుడని, ముఖ్యమంత్రిగా కేరళ ప్రజల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. సిపిఎం పార్టీ ఏర్పాటులో ఆయన కూడా ఉన్నారని అన్నారు. నిరంతరం ప్రజల పక్షాన పోరాడిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకట రామారావు, పి.సంతోష్ కుమార్, డి.సీతాలక్ష్మి,పట్టణ కమిటీ సభ్యులు నకిరేకంటి నాగరాజు, ఉస్తేల జ్యోతి, ఎస్.భూపేంద్ర, అజయ్ కుమార్, రాఘవయ్య, కొలగాని రమేష్, కుంజ శ్రీనివాస్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

చర్ల, ప్రభాతవార్త : చర్ల మండలం బీజేపీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నూప రమేష్ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, స్టేట్ కౌన్సిలర్ నంబర్ కుంజా ధర్మాలు పాల్గొని మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గెలుపునే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో అందుతున్న నిధులను వాస్తవ ప్రచార హస్తంగా వినియోగించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.అదే సమయంలో, కాంగ్రెస్ ప్రభుత్వం 420 వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తోంది అంటూ విమర్శించారు. ఈ వాస్తవాలను ప్రజల్లోకి విస్తృతంగా చేర్చాలని, బీజేపీకి ఎక్కువ స్థానాలు సాధించాలంటే ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో బాధ్యతతో పని చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబా పాహీం, మండల ప్రధాన కార్యదర్శి ఇర్ప సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, గంజి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కుప్పా మాధవరావు, తరుణ్ రెడ్డి, సరియం ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దాశరథి శతజయంతి వేడుకలు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ప్రముఖ తెలంగాణ సాహితి యోధుడు పద్య రచన, కావ్యవితావంచుడు దాశరథి కృష్ణమాచార్య శత జయంతి మంగళవారం లక్ష్మీనగరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో దాశరథి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు పాల్గొని దాశరథి చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. పద్యరచన ప్రావీణ్యానికి తెలుగు సంస్కృతి సాహిత్య రంగానికి దాశరథి చేసిన కృషిని కొనియాడారు. పిలకా నాగేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. నిజాం కాలం నాటి నిరంకుశ పాలనపై జైలు గోడలపై తన కవితలతో అగ్నిధారగా మలికి విప్లవాన్ని రగిలించిన చైతన్యస్ఫూర్తి, గొప్ప మహోన్నత అభ్యుదయ కవి దాశరథి అని కొనియాడారు. దాశరథి పేరిట 2025వ సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం కవి అన్నవరం దేవేందర్‌కు రూ.1,01,116లు నగదు అవార్డు ప్రకటించడం హర్షణీయమని దాశరథి పేరిట అవార్డులు అందజేసేందుకు చొరవ చూపిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి టీపీసీసీ అధ్యక్షుడు బుద్ధ మహేష్‌గౌడ్, పశుసంవర్ధన శాఖ యువజన క్రీడా శాఖ మంత్రి వీ.శ్రీహరికి పిలకా నాగేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాశరథి అభిమానులు కర్రి శంకర్, రమణయ్య, సాయి, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# పీవీకే 5మైన్ లో ఐఎన్‌టీయుసి గేట్ మీటింగ్

రుద్రంపూర్, జూలై 22 – ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 మైన్‌లో ఐఎన్‌టీయుసి పిట్ కమిటీ ఆధ్వర్యంలో పిట్ సెక్రటరీ చిలక రాజయ్య అధ్యక్షతన గేట్ మీటింగ్ జరిగినది. ఈ గేట్ మీటింగ్‌కు ముఖ్య అతిధిగా కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ హాజరైనారు. రజాక్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ... సింగరేణి వ్యాప్తంగా కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మేనేజ్మెంట్ ను డిమాండ్ చేయడం జరిగినది. గత నాలుగు నెలలుగా నిలిచిపోయిన మెడికల్ బోర్డు వెంటనే నిర్వహించాలి..మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలి. పెర్క్ పై కార్మికుని జీతంలో కట్ చేస్తున్న ఇన్కమ్ టాక్స్ ను రద్దు చేయాలి. కేజీఎం ఏరియా లో ఏర్పడ్డఅన్నిసర్ ఫేస్ డిజిగినేషన్ ఖాళీలను అదే ఏరియా ఉద్యోగులచే భర్తీ చేయాలి. కేజీఎం ఏరియా లో పని చేస్తున్న ఉద్యోగుల పర్సనల్ రికార్డ్ లో కుటుంబ సభ్యుల డీటేయిల్స్ లో ఏవైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిచేయుటకు స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో జీఎం దృష్టికి తీసుకురావడం జరిగినది జీఎం వెంటనే స్పందించి ఉద్యోగుల పర్సనల్ రికార్డు లో లోపాలను సరిచేయుటకు పర్సనల్ డిపార్ట్మెంట్ వారికి ఆదేశాలు



జరిచేయడం జరిగినది. డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వర్ రావు, సెంట్రల్ కమిటీ మెంబెర్ మల్లారపు కొమరయ్య,జీఎం స్ట్రక్చర్ కమిటీ మెంబెర్ టీ. నాగార్జున, మైన్స్ కమిటీ నుండి సీతారాములు, వై శంకర్, వల్లలా సాంబమూర్తి, వీరన్న, సేఫ్టీ కమిటీ నుండి కొమ్ము సాంబయ్య,శివ క్రిష్ణ, పిట్ కమిటీ నాయకులు రామ్మోహన్ రావు,ఎం. బాలు,హుస్సేన్, శివ, అఖిల్, రామస్వామి, తారాచంద్, ఎన్ శంకర్, వెంకటేశ్వర్లు, రోహిత్, అరుణ్, బాబురావు,గణేష్, రాజేష్, రాంబాబు, కిరణ్ రాజ్, వినయ్, ఎస్.రవి, మధుసూదన్, రమాకాంత్, జె. రవి. నామాల శ్రీనివాస్, లక్ష్మణ్, శివ, నాగేశ్వరావు,రంజిత్, రాజేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్లో యూరియా డిఏపి కొరత లేకుండా చూడాలి...

**- ఏఐయుకేఏస్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా**

**- ఏఐయుకేఏస్ రాష్ట్ర అధ్యక్షుడు కెచ్చల రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యులు..**

కొత్తగూడెం టౌన్, జూలై 22 – ప్రభాతవార్త:




ఖరీఫ్ సీజన్లో యూరియా డిఏపి కొరత లేకుండా చూడాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఏస్ రాష్ట్ర అధ్యక్షుడు కెచ్చల రంగారెడ్డి, ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో యూరియా డిఏపి కొరత లేకుండా చూడాలని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కి




వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నుంచి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు, ఇతరా మంత్రులు అధికారులు యూరియా, డీఏపీ ఎలాంటి కొరత లేదని అవసరమున్నంత రైతులకు సరఫరా చేస్తామని ప్రకటన మీద ప్రకటన చేస్తున్నారని, వాస్తవానికి క్షేత్రస్థాయిలో దీనికి భిన్నంగా ఉందని అన్నారు. సహకార సంఘాల, డీసీఎంఎస్ కేంద్రాల వద్ద పాసుబుక్కులు చేత పట్టుకొని రైతులు తెల్లవారుజామునే లైన్ కడుతున్నారని, కిలోమీటర్ల దూరంలో గంటల తరబడి లైన్లో ఉన్నా, తీరా అధికారి వద్దకు వెళ్లగానే ఎకరానికి ఒక బస్తా లేదా రెండు బస్తాలు ఇస్తున్నారని రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఎకరాకి నాలుగు బస్తాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్దా బిక్షం, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుర్ర వెంకన్న, అమర్లపూడి రాము, ఉపాధ్యక్షులు కల్లూరు కిషోర్, సహాయ కార్యదర్శి భానోత్ ధర్మ,కోశాధికారి మాచర్ల సత్యం, మాస్ లైన్ జిల్లా నాయకులు గోకినపల్లి ప్రభాకర్, రైతు సంఘం జిల్లా నాయకులు గొగ్గెల వెంకటేశ్వర్లు,బైరు వెంకన్న, తోటకూరి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా బరిగెల భూపేష్, మోతే కృష్ణ ఏకగ్రీవం

కొత్తగూడెం టౌన్, జూలై 22 – ప్రభాతవార్త:

ఇటీవల జూలూరుపాడు మండలంలో అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా మహాసభలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా,విశిష్ట అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు వాలి ఉల్లా ఖాద్రి, రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ నానబాల రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా బరిగెల భూపేష్ మరియు మోతే కృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ... జిల్లాలో ఏఐవైఎఫ్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు అదేవిధంగా మాకు ఈ బాధ్యతలు అప్పగించినందున సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ భాష ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వాలీ ఉల్లా ఖాద్రి, ధర్మేందర్ మరియు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె ఫాయుమ్ దాదా లకు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.ఈ మహాసభలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎస్కె ఖయ్యూం, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా రౌతు సురేష్, ఎస్ కె జావిద్, మజ్జిగ రణధీర్, ఎస్ కె రసూల్, బానోతు శ్రీను ఎన్నికయ్యారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలి

కొత్తగూడెం టౌన్, జూలై 22 – ప్రభాతవార్త:

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనం 26 వేలకు తగ్గకుండా నిర్ణయించి అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు ఆందోళన చేశారు. మంగళవారం నాడు కార్పొరేట్ లో పలు పని ప్రదేశాలలో కాంట్రాక్ట్ కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి కృష్ణయ్య మాట్లాడుతూ... గత ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను మోసగించిందని,ప్రస్తుత ప్రభుత్వ వేతనాల పెంపు ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏర్పాటుచేసిన సబ్ కమిటీ వేతనాల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.ఏప్రిల్ నెలలో కనీస వేతనాల సలహా మండలి చేసిన సిఫారసులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి గెజిట్



నోటిఫికేషన్ చేసి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వంపై, సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే వేతనాల నిర్ణయం ప్రకటన చేయాలని,లేనియెడల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ను ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సంజీవరావు,రమణ, అప్పారావు,బాలాజీ,పద్మ, కృష్ణవేణి,స్వామి,దుర్గా తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పట్ల వివక్షత తగదు...

**- జీతాల పెంపుదల లో సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం సమాధానం చెప్పాలి.**

కొత్తగూడెం టౌన్, జూలై 22 – ప్రభాతవార్త:



సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని, అనేక సంవత్సరాల నుండి సింగరేణి లాభాల బాటలలో, అభివృద్ధి లో భాగస్వామ్యం వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల న్యాయం చేయాలని వారికి జీతాలను వెంటనే పెంచి చిరకాల ఆకాంక్షను తీర్చాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు కొత్తగూడెం బ్రాంచ్ ఉపాధ్యక్షులు భూక్య రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల వద్ద కార్మికులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా భూక్య రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎప్పటికప్పుడు కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో ఆటలాడుకుంటూ, వారి ఆశలతో ,అస్తిత్వంతో ఆటలాడుకోవడం సరైనది కాదన్నారు. కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచుతామని మాట తప్పిన రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం వెంటనే చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.నిరంతరం సింగరేణి లాభాల లోనే ఉంటుందని అటువంటి లాభాల దిశగా నడుస్తున్న సింగరేణి అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు వర్కర్ల జీతాలు వెంటనే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం పెంచుతామని పత్రికా ప్రకటనలకు, మీడియా ముందు చెబుతున్నారే తప్ప ఆచరణలో మాత్రం మొండి చేయి చూపిస్తున్నారని వారు విమర్శించారు. ఇటువంటి పద్ధతులు మానుకోవాలని భవిష్యత్తులో కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీగా జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి కార్యాచరణను రూపొందిస్తున్నామని ఆయన కార్మికులకు తెలిపారు. ఈ పోరాటంలో కార్మికులు ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు పప్పుల ప్రమోద్ గుగులోత్ సక్రం, మాతంగి రాజేష్ ,భాస్కర్ , సురేష్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు క్వార్టర్ల కోసం కౌన్సిలింగ్

రుద్రంపూర్, జూలై 22 – ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియాలోని ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్‌ను కొత్తగూడెం ఏరియా సింగరేణి యాజమాన్యం మంగళవారం నిర్వహించింది. క్వార్టర్స్ కౌన్సిలింగ్ కు 76 మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకొగా వారి యొక్క అర్హత, కేటగిరి, పదవిని బట్టి పూర్తి పారదర్శకతతో వారికి క్వార్టర్స్ కౌన్సిలింగ్ ను నిర్వహించి వారికి క్వార్టర్స్ ను కేటాయించటం జరిగింది. 76 దరఖాస్తులకు గాను 29 మంది వారి అర్హతకు తగిన క్వార్టర్స్ ను తీసుకోగా, 03 మంది కౌన్సిలింగ్ కి హాజరై క్వార్టర్స్ తీసుకోలేదు. 44 మంది కౌన్సిలింగ్ కు హాజరు కాలేదు. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఏరియా ఏ.ఐ.టి.యు.సి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డివైపిఎం జి. హరీష్, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, క్వార్టర్స్ కౌన్సిలింగ్‌కు హాజరైన ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

# యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టండి...

**- కో పరేటివ్ సొసైటీల ద్వారా వ్యవసాయానికి సరిపడా యూరియాను రైతులకు అందించాలి**

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం**

పాల్వంచ టౌన్, జూలై 22 - ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా యూరియా కొరత లేకుండా వ్యవసాయ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో జరిగిన రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వ్యవసాయ పనులు మొదలై రోజులు గడుస్తున్న అధికారుల నిర్లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సొసైటీల ద్వారా ఎకరాకు ఒక బస్తాలు మాత్రమే అందించి చేతులు దులుపుకుంటున్న దుస్థితి నెలకుందని తక్షణమే ప్రభుత్వం స్పందించి సొసైటీల ద్వారా ప్రతి



రైతుకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకున్న కొంతమంది పురుగు మందుల దుకాణదారులు తమ ఇష్టానుసారంగా అధిక రేట్లకు యూరియాను అమ్ముతూ రైతులను దోచుకుంటున్నారని, అధిక రేట్లకు అమ్ముతూ రైతులను దోచుకుంటున్న దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం, ప్రజాసంఘాల నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, అడుసుమిల్లి సాయిబాబా, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, ఇరుకులపట్టి సుధాకర్, పద్మజ, శ్రీను, వెంకటేశ్వర్లు, కొంగర అప్పారావు, బానోత్ రంజిత్, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, కాసర్ల రామారావు, బీవీ సత్యనారాయణ, సర్వయ్య, అల్లి వెంకటేశ్వర్లు, కృష్ణ, సత్యనారాయణ, పాషా తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల భూములకు రక్షణ కల్పించండి

**- పాలక మండళ్ళను వెంటనే నియమించండి**

**- శ్రావణ బోయిన నరసయ్య ముదిరాజ్**

కొత్తగూడెం టౌన్, జూలై 22 - ప్రభాతవార్త: జిల్లాలో ఉన్న భద్రాచలం శ్రీసీతారామచంద్రమూర్తి, పాల్వంచ పెద్దమ్మ తల్లి, కొత్తగూడెం గణేష్ టెంపుల్, అన్నపురెడ్డిపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి మొదలగు తదితర ఆలయాల భూములు కబ్జాకు గురికాకుండా ప్రభుత్వము తక్షణచర్యలకు శ్రీకారం చుట్టాలని కబ్జాదారులను అడ్డుకున్న వారిపై దాడులు చేయడం పరిపాటిగా మారిందని తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు శ్రావణబోయిన నర్సయ్య అన్నారు. కబ్జాదారులు ఎంతటి దుర్మార్గపు పనులను చేయడాని కైనాఎంత మాత్రం



వెనకాడబోరనితిు మధ్యకాలంలో జరిగిన అనేక సంఘటనలే ఇందుకు నిదర్శనమని అందువలన కబ్జాలకు అవకాశం ఇవ్వకుండా దేవాలయ భూములను సంరక్షించడం హిందూ ధర్మ పరిరక్షణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లాను సందర్శిస్తున్న గౌరవ మంత్రివర్యులు వీటిపై దృష్టి సారించాలని అలాగే 2) దేవాలయాల పాలక మండళ్ళు నియమించకపోవడం దేవస్థానాల మనుగడకు ముప్పు వాటిల్లి పరిపాలన అస్తవ్యస్తమై ఇప్పటివరకు దేవాలయాలపై ప్రజల్లో ఉన్నగౌరవ మర్యాదలు తగ్గే అవకాశం ఉందని కనుక దేవస్థానాలకు వెంటనే పాలక మండళ్లను నియమించాలని కబ్జాదారులను అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకెల్లిసైమన్ శ్రీరామ్ ప్రసాద్ శ్రీనివాస్ లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా జీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్‌టీయూసీ నాయకులు

రుద్రంపూర్, జూలై 22 - ప్రభాతవార్త: కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఏరియా రథసారథి శాలెం రాజు పుట్టినరోజు సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి నాయకులతో కలిసి జీ.ఎం కు పూల బొకే,శాలువాతో హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ... జీఎం ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, ఆ దేవుని కృపతో కొత్తగూడెం ఏరియాను ఉత్పత్తి ఉత్పాదంలో ముందు వరుసలో నిలబెడతారని ఆశిస్తూ, ఇంకా రానున్న రోజులలో సేఫ్టీ తో కూడిన ఉత్పత్తి తో కొత్తగూడెం ఏరియాని నెంబర్ వన్ స్థాయిలో నిలబెడతారని కోరుకుంటూ ఉద్యోగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా



శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బూటిక రాజేశ్వరరావు, ఫిట్ కార్యదర్శులు గోపు కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష, సిహెచ్ సాగర్, మల్లికార్జున్, సెంట్రల్ మరియు బ్రాంచ్ సెక్రెటరీ సకినాలు సమ్మయ్య, కాసర్ల సమ్మయ్య, సీతారామరాజు, కల్వల శ్రీనివాస్, వై రవి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హమీద్, వెంకటస్వామి, గుత్తుల నవీన్, పృథ్వీరాజ్, వేణు, ప్రవీణ్, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డ్రగ్స్ వినియోగం వల్ల బంగారు భవిష్యత్తు నాశనం అవుతుంది

**- షీటీం ఎస్సై రమాదేవి**

కొత్తగూడెం క్రైం, జూలై 22 - ప్రభాతవార్త: కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెంలో ఉన్నటువంటి ప్రతిభ ఒకేషనల్ కాలేజీలో డ్రగ్స్ వలన కలిగే నష్టాలు,పోక్సో చట్టం పై, మహిళలపై, పిల్లలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించి వాటిని నివారించడంలో షీ టీమ్, ఏహెచ్‌టియూ పోలీస్,భరోసా చైల్డ్‌హెల్ప్ లైన్ పాత్రని తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో షీటీం ఎస్సై రమాదేవి మాట్లాడుతూ... డ్రగ్స్ వినియోగించిన, కొన్నా, అమ్మినా, తీసుకోమని ప్రోత్సహించిన, ట్రాన్స్‌పోర్టు చేసిన వారిపైన కఠిన చర్యలు తీస్కుంటామని,మహిళలని, పిల్లలని ఎవరైనా ఏ విధంగాఅయినా ఇబ్బంది పెట్టినా షీ టీమ్ ని నిర్భయంగా సంప్రదించాలని కోరారు, బాధితుల




వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడును అని తెలిపారు. 18 సంవత్సరాలు నిండని పిల్లలపై ఏదైనా ఆగాత్యానికి పాల్పడితే పోక్సో చట్టం ద్వారా కఠినమైన చర్యలు తీస్కుంటామని తెలిపారు మహిళలు, పిల్లలు కంప్లైంట్ ఇవ్వాలనుకుంటే కొత్తగూడెం షీ టీమ్ ఫోన్ 8712682131కి కాల్ చేయగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ టీచర్స్, షీ టీమ్ ,కానిస్టేబుల్ రాంబాబు పాల్గొన్నారు.

# ఇద్దరు సీఐలు బదిలీలు

**- టేకులపల్లి సీఐగా సత్యనారాయణ**

కొత్తగూడెం క్రైం, జూలై 22 - ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఆరుగురు సీఐలను బదిలీ చేస్తూ ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి



ఉత్తర్వులు జారీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న తాటిపాముల సురేష్‌ను ఇల్లెందు ఎస్‌హెచ్‌వోగా బదిలీ చేశారు. ఇల్లెందు ఎస్‌హెచ్‌వోగా విధులు నిర్వహిస్తున్న బత్తుల సత్యనారాయణను టేకులపల్లి సీఐగా స్థానభ్రంశం కల్పించారు.




# పాడి కౌశిక్ రెడ్డి నోరు జాగ్రత్త.!

**- ఈటెల రాజేందర్ విమర్శించే స్థాయి నీది కాదు...**

పాల్వంచ టౌన్, జూలై 22 - ప్రభాతవార్త:



ఒక బీసీ నేత రాష్ట్ర స్థాయిలో ఎదగడం ఓర్చుకోలేని, అసహనపు లక్షణం మీద అని, పాడి కౌశిక్‌రెడ్డి నోరు జాగ్రత్తగా వాడుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆరోపించారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో... ఈటెల మీద ఎన్నో నిందలు వేస్తూ వచ్చారు.. కానీ ఒకటి కూడా నిజంగా నిరూపితం కాలేదు.కేవలం ఫోన్ ట్యాప్‌తో ఒక్కసారి గెలిచి, పొంగిపోతున్నావుహుజురాబాద్‌కి పరిమితమైన నాయకుడు కాదు ఈటెల యావత్తు తెలంగాణ బలహీన, వెనుకబడిన వర్గాలకు మార్గదర్శకుడు ఈటెల రాజేందర్ అని, తెలంగాణ ఉద్యమ సమయంలో కరీంనగర్ ఉపఎన్నిక విజయం వెనుకున్న శక్తి అన్నారు. ఈటెల గారే! ఉద్యమకారులు జైళ్లకు వెళ్ళినపుడు, వారి కోసం బెయిళ్ల ఇప్పించిన నాయకుడు కూడా, ఈటెలనే కదా ఏ సందర్భం లేకుండా పనికట్టుకొని ఈటెల రాజేందర్‌ను విమర్శించడం అంటే, నీ వెనుక ఎవరో ఉన్నారన్న సందేహం ప్రజలకు అర్థం అవుతుందని, మీకు కావలసింది ప్రజాసేవా? లేక పరపతి కోసమేనా నీ ప్రయత్నం?ప్రజలు చూస్తున్నారు.. సమయమొస్తే సమాధానం చెబుతారన్నారు.

# మహిళలకు చేయూతనివ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం...

**- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, జూలై 22 - ప్రభాతవార్త: తెలంగాణా రాష్ట్రంలోని మహిళలకు చేయూతనిచ్చి, వారిని లక్షాధికారులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీటీ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళాశక్తి సంబురాల కార్యక్రమంల్లో కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తో కలిసి కొత్వాల పాల్గొన్నారు. నియోజకవర్గంలోని 2984 మహిళా సంఘాలకు, 29801 మంది సభ్యులకు, 157 స్వయంసహాయక సంఘాలకు 18.27 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ, 2100 స్వయంసహాయక సంఘాలకు 2.36 కోట్ల రూపాయల రుణాలను లీలిత కూనంనేని పంపిణీ చేశారు. తెల్ల రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలతో పాటు ఉచిత రవాణా సౌకర్యం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అనీ, మహిళల ప్రభుత్వం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంల్లో కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తోపాటు కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరహన్మంతరావు, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు, పాల్వంచ మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పలువురు అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.



# అనర్హుల స్థానంలో అర్హులకు ఇల్లు కేటాయించాలి

**- డిప్యూటీ సీఎంను కలిసిన సిపిఎం నాయకులు**

**- ప్రతి ఒక్క పేదకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్న భట్టి విక్రమార్క**

మధిర జూలై 22 ప్రభాతవార్త :

నియోజకవర్గంలో అనర్హులైన వారికి కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు నేతృత్వంలో నాయకులు బృందం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మంగళవారం క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేసి విన్నవించారు. ఇటీవల పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో ప్రభుత్వం రూపొందించిన విధివిధానాలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేయలేదని, గ్రామాల్లో ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం వికలాంగులకు ఒంటరి మహిళలు వితంతువులు రేకుల షెడ్ లో నివాసం ఉండే వారికి అద్దె ఇండ్లలో ఉండే వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వకుండా పొలాలు ఉండి, పక్కా ఇల్లు కలిగిన వారికి, కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నవారికి, గత ప్రభుత్వంలో ఇల్లు పొందిన వారికి ఇల్లు మంజూరు చేయడం జరిగిందనీ ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం లోనే కాదు రాష్ట్రం మొత్తంలో అర్హులైన ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే ఇప్పటిలాగే తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని, సంక్షేమ అభివృద్ధి పథకాల అమలులో రాజకీయాల కతీతంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని వామపక్ష పార్టీలతో పాటు ఇతర రాజకీయ పార్టీలు ఈ విషయాన్ని గుర్తించాలని ఆయన సిపిఎం నాయకులకు సూచించారు. ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాల అమలులో తలెత్తే చిన్నచిన్న సమస్యలను రాజకీయ ప్రచారం కోసం వాడుకోవద్దని పరిష్కరించేందుకు ప్రభుత్వం అధికారులు సిద్ధంగా ఉన్నారని హితవుపలికారు. డిప్యూటీ సీఎం ను కలిసిన వారిలో సిపిఎంజిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు మందా సైదులు పట్టణ కార్యదర్శి పడకంటి మురళి బాజినేని వెంకట నరసయ్య అంగడాల అమరయ్య బడిత్యలాలు వైకుంఠపు వెంకటేశ్వరరావు తేజావత్ వజ్రమ్మ తదితరులు ఉన్నారు.




# అభివృద్ధిని మేము అడ్డుకోవడం లేదు

**- పనుల అవకతవకలపై విమర్శలు చేస్తే ప్రతి విమర్శలా**

**- సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు**

మధిర జూలై 22 ప్రభాతవార్త :



ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను తాము అడ్డుకోవడం లేదని కేవలం వాటిలో ఉన్న అవకతవకలపై మాత్రమే ప్రశ్నిస్తున్నామని టిఆర్ఎస్ నాయకులు చిత్తారు నాగేశ్వరరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, అరిగే శ్రీనివాసరావు, వంకాయలపాటి నాగేశ్వరావు లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల వలన ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని నాణ్యత లోపాలతో కూడిన పనులు చేపడుతున్నారని దీనిపై దృష్టి సారించాలని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి వెల్లడించారని అన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో మధిర మున్సిపాలిటీ పరిధిలో కోట్ల రూపాయలతో వేసిన సీసీ రోడ్లను ధ్వంసం చేస్తున్నారని యదార్థమైన విషయాన్ని పేర్కొన్నట్లు తెలిపారు. అయితే కొంతమంది కాంగ్రెస్ నాయకులు తాము చేసిన విమర్శలను పరిగణలోకి తీసుకొని ప్రజలకు అసౌకర్యం లేకుండా అభివృద్ధి పనులు నాణ్యతతో చేపింపాల్సింది పోయి ప్రతి విమర్శలకు దిగుతున్నారని ఆక్షేపించారు. కమిషన్లు లేకుండా బిల్లులు చెల్లించడం లేదంటూ స్వయంగా సిఎంఓ కార్యాలయం ఎదుటనే కాంట్రాక్టర్లు ధర్నా చేసి విమర్శలు చేశారని రాష్ట్రమంతా ఇదే విషయంపై చర్చించుకుంటున్నారని ప్రత్యేకించి కమిషన్లు తీసుకుంటారని మేము అనడం లేదని వారు పేర్కొన్నారు. మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని ఎవరు అడ్డుకోవడం లేదనీ మీరు చేసే అవకతవల్ల పనులు ప్రజలను ఇబ్బంది పెడుతున్న విధానం పై నాసిరకం పనులపై ప్రజల పక్షాన ప్రతిపక్ష పార్టీగా ప్రశ్నిస్తున్నామన్నారు. ప్రతిపక్షం చేసే విమర్శలు స్వీకరించి తప్పులు సరిదిద్దుకోకుండా ప్రతి విమర్శలు చేయడం తప్పును తప్పించుకోవడం అధికార పార్టీ నాయకులకు సరియైన పద్ధతి కాదన్నారు. చేసే తప్పులు కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం బాగాలేదన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాసిరకంగా చేయకుండా పూర్తి క్వాలిటీలో చేయాలని లేని ఎడల ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- డాక్టర్ అరుణా దేవి**

ముదిగొండ ప్రభాతవార్త :





గత కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్లఅప్రమత్తంగా ఉండాలని ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు ఉండకుండా చేసుకోవాలని ముదిగొండ వైద్య అధికారిని డాక్టర్ అంకం అరుణాదేవి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలనుసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆధ్వర్యంలో మంగళవారం రోజున పండ్రెగుపల్లి తండ, ధనియాల గూడెం, మల్లన్న పాలెం, గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దోమల వ్యాప్తి నివారణకు ఇంట్లోకి దోమల లేకుండా దోమతెరలు ఉపయోగించాలని తెలిపారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ మలేరియా వంటి వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యం మహిళా క్యాంప్ పెట్టి మహిళలకు థైరాయిడ్ విటమిన్ పరీక్షలు చేయడం జరిగింది. అవసరమైన వారిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి 102 వాహనంలో పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూదన రావు, సిహెచ్ఓ సూపర్వైజర్ లత, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డేబోయిన రామారావు, పీహెచ్ఎన్ రాణి, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మా బడి(గుడి)కై మేముసైతం

**- వితరణ అందించిన పూర్వ విద్యార్థులు**

అశ్వాపురం (ప్రభాతవార్త) :




తమకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులను చేసిన సరస్వతి దేవాలయం లాంటి పాఠశాల అభివృద్ధికి మేముసైతం అంటూ మండలంలోని నెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 1986 87 పూర్వ విద్యార్థులు మంగళవారం రూ.42,500 విలువగల కంప్యూటర్, ప్రింటర్ వితరణ చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలనే తలంపుతో కంప్యూటర్ వితరణ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు విద్యను అభ్యసించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. మీరు కూడా ఉన్నత స్థాయికి చేరిన తర్వాత చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలన్నారు పాఠశాలలో ప్రస్తుతం చదువుతున్న పిల్లల చదువుల కొరకై అనేక రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పంపన మధు, కుందూరు శ్రీనివాస్ రెడ్డి, మిట్టకంటి వెంకటరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఓబిలినేని మురళీకృష్ణ, ఎంపల్ల సిద్దారెడ్డి, అమరపూరి శారద, చావ రమాకుమారి, తాళ్లూరి సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు శంకర్రావు, వీధుల రాంబాబు, శ్రీనివాసరావు, రవికుమార్ మున్నాలాల్, మంగయ్య, మూర్తి, జ్యోతి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ముటాపురం ఎస్సీ కాలనీని ముంచెత్తిన వరద నీరు

**- ఇబ్బందులు పడుతున్న కాలనీ ప్రజలు**

నేలకొండపల్లి, జూలై 22 ప్రభాతవార్త:





ముటాపురం గ్రామంలో మంగళవారం జోరుగా కురిసిన వర్షం వల్ల గ్రామం లోని ఎస్సీ కాలనీని వరద నీరు ముంచెత్తింది. దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లలోని నిత్యావసర సరుకులు, వస్త్రాలు వరద నీటిలో తడిచి ముద్దయ్యాయి. కాలనీ వాసులు నీళ్లలోనే జాగారం చేస్తున్నారు. వరద నీరు ఇళ్లల్లోకి చేరడంతో బియ్యం ఇతర నిత్యవసర సరుకులు వస్త్రాలు సిమెంట్ బస్తాలు, ధాన్యం బస్తాలు నీటిలో మునిగిపోయి తడిసి ముద్దయ్యాయి. ఇళ్ళ చెరువులను తలపిస్తోన్నాయి. కాలనీ వాసులు వర్షం వలన తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. గ్రామంలోని వరద నీరు మొత్తం కాలనీ పై పడటంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఎస్సీ కాలనీ ముంపుకు గురి కాకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టి కాలనీ వాసులను ఆదుకోవాలని మూటాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ , కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు బెల్లం శ్రీనివాసరావు కోరారు.

# కందిని విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన సదస్సు

**- హాజరైన తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి**

కరకగూడెం, ప్రభాతవార్త:



మండలంలోని బట్టుపల్లి రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కంది పంట రైతులతో సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడారు.వారితో పాటుగా ఈ సమావేశంలో ఎస్సీ సెల్ సమ్మిదాన్ బచావో రాష్ట్ర నాయకులు బాలశౌరి , టిపిసిసి సభ్యులు డాక్టర్.చందా సంతోష్ కుమార్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలూరి కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వ్యవసాయ అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళలు యువకులు గ్రామస్తులు రైతులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్

కొత్తగూడెం, జూలై 22 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రంథాలయాల అభివృద్ధి కోసం చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయానికి అవసరమైన పుస్తకాలను కలెక్టర్ అందించారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది

**- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం, జూలై 22 – ప్రభాతవార్త:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకు మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన వివిధ స్టాల్సును వారు తయారు చేసిన ఆహార పదార్థాలను ఆయన పరిశీలించి మహిళలను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ముందుగా జ్యోతి ప్రజ్వలం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘాల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు, ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అందిస్తున్న ప్రోత్సాహకాల గురించిన ప్రగతి నివేదికలను సభకు వివరించారు. అనంతరం కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. దీనిలో భాగంగా మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సుల నిర్వహణ, మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పలు మహిళా అభ్యున్నతి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. గత పది సంవత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు పంపిణీ జరగలేదని, ప్రస్తుతం కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డుల సవరణలు మరియు చేరికలు కూడా చేపట్టారన్నారు. ఈనెల 25 నుంచి 10 వ తారీకు వరకు ప్రతి మండల కేంద్రంలో రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తుగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగపరచుకోవాలని, తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవడంతో పాటు కుటుంబాలు అభివృద్ధి, సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. మహిళల శక్తిని గుర్తించి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.



కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, పాల్వంచ మండలాల్లో మొత్తం 2984 మహిళా సంఘాలలో 29,801 సంఘ సభ్యులు ఉండగా, బ్యాంకు లింకేజీ: ద్వారా 157 స్వయం సహాయక సంఘాలకు 18 కోట్ల 27 లక్షలు.వడ్డీ లేని రుణాలు :2100 స్వయం సహాయ సంఘాలకు రెండు కోట్ల 36 లక్షలు. లోన్ బీమా: ఈ పథకం ద్వారా 7 కి 5,90, 448 రూపాయలు. ప్రమాద భీమ: ఈ పథకం క్రింద 01 కి 10,00,000 రూపాయలు. మహాలక్ష్మి పథకం: ద్వారా పాల్వంచ మండలంలో ఒక బస్సుకు 69,468 రూపాయల చెక్కులను శాసనసభ్యుని చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, డీఎస్ఓ రుక్మిణి, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, తాసిల్దార్ లు కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, మహిళా సంఘాలు సభ్యులు మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**కొత్తగూడెం, జూలై 22 – ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని టేకులపల్లి మండలంలోని సులనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత, సిబ్బంది హాజరు, రోగుల రిజిస్టర్లు, డాక్టర్ల హాజరు పత్రాలు, ల్యాబ్ మరియు ఔషధ నిల్వల రికార్డులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానిక కావలసిన పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ముత్యాలంపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, శుభ్రత, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్ వారి పాఠ్య పుస్తకాలు, నోట్‌బుకులు పరిశీలించి, వారికి తెలుగు భాషలో రాయడం, చదవడం ఎంతవరకు వచ్చునో ప్రత్యక్షంగా పరీక్షించారు. విద్యార్థుల చేతిరాతను పరిశీలిస్తూ వారితో ఉపాధ్యాయులు పాఠాలు ఎలా బోధిస్తున్నారు, భవిష్యత్తులో ఏం అవ్వాలనుకుంటున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ, విద్యార్థుల్లో అభ్యాసంపై ఆసక్తి పెంచేలా బోధన సాగాలని కలెక్టర్ గారు తెలిపారు. ప్రతి ఒక్కరికీ చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు కలిగేలా వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తరగతుల్లో విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచే విధంగా తరచూ అధ్యయనం కొనసాగించాలని అన్నారు.అదే విధంగా పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, తాగునీటి సదుపాయం, విద్యుత్, మరుగుదొడ్ల వంటి మౌలిక వసతులను ఎప్పటికప్పుడు నిర్వహించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థులు అధికంగా ఉండటం పాఠశాల తరగతులు సరిపోవడంలేదని పరిశీలించిన కలెక్టర్ అదనపు తరగతి గదుల నిర్మాణానికి తగిన ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మీ జీవితానికి మీ తల్లిదండ్రులే హీరోలు

**-సోషల్ మీడియాను తప్పుగా వినియోగిస్తున్నారు..**

**-విద్యార్థులతో ప్రథమ శ్రేణి న్యాయమూర్తి భవాని**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** విద్యార్థులు తమ తల్లిదండ్రుల జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, మీ జీవితానికి మీ తల్లిదండ్రులే హీరోలని భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయస్థాన ఇంచార్జ్ న్యాయమూర్తి బి.భవాని అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు విద్యార్థుల కొరకు ఏర్పాటు చేసిన న్యాయ అవగాహన సదస్సులో భాగంగా ప్రివెన్షన్ ఆఫ్ ర్యాగింగ్ మీనస్ అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... సోషల్ మీడియాలో పనికిరాని చెత్త విషయాలు చూస్తూ సమయాన్ని వృధా చేస్తున్నారని, విద్యార్థులు సోషల్ మీడియాలో మనిషికి తోడ్పడే చాలా విషయాలు ఉన్నవని, వాటిని కొత్త కొత్త విషయాలు నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు తప్పుదోవ పట్టి మీ భవిష్యత్తును నిర్వీర్యం చేసుకోవద్దని సూచించారు. ప్రేమ, మద్యపానం, డ్రగ్స్ వలన తెలియని మార్గాల్లోకి పోవద్దని, సినిమాలు చూసి ప్రేరేపితులు అవ్వవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్, లేగల్ కౌన్సిల్ శారద, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భద్రాచలం రామకృష్ణ, సీనియర్ అడ్వకేట్ అంబేద్కర్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జాన్ మిల్టన్, కళాశాల సిబ్బంది న్యాయవాదులు పాల్గొన్నారు.




# గిరిజన రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి జన జాతీయ గౌరవ ఉద్ధరణ అభియాన్ పథకం కింద 90 శాతం సబ్సిడీతో గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం వంటి సబ్సిడీ పథకాలు ఆదివాసి మారుమూల గిరిజన ప్రాంతాలలో ఉన్న పోడు పట్టా కలిగిన గిరిజన రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత పశుసంవర్ధక శాఖ అధికారులకు ఆదేశించారు. మంగళవారం సాయంత్రం భద్రాచలం డివిజన్ పరిధిలోని పశుసంవర్ధక శాఖ అధికారులతో గిరిజన గ్రామాలలో చేపట్టవలసిన కార్యాచరణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో ఆర్ ఓ ఎఫ్ ఆర్ ద్వారా పోడు పట్టాలు పంపిణీ చేసిన గిరిజన రైతులకు ప్రధానమంత్రి జనజాతి గౌరవ ఉద్ధరణ అభియాన్ పథకం ద్వారా గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం వంటి సబ్సిడీ పథకాల యూనిట్లు గిరిజన రైతులు పొందే విధంగా గిరిజన గ్రామాలలో ముమ్మరంగా ప్రచారం చేసి ప్రతిపాదనలు తయారుచేసి ప్రభుత్వానికి నివేదించే విధంగా సంబంధిత పశుసంవర్ధకశాఖ అధికారులు కృషి చేయాలని అన్నారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ మార్గదర్శకాల ప్రకారము పోడుపట్టాకలిగిన గిరిజన రైతులను మరియు గిరిజన కుటుంబాలలో లబ్ధిదారులను ఎంపిక చేసి వారు ఎంచుకున్న పథకాలను అందజేసి వారి జీవనోపాధికి, ఆదాయ అభివృద్ధికి మరియు ఆదివాసి రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరిచి స్వయం ఉపాధి పథకాలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని అన్నారు. పోడు పట్టా కలిగిన గిరిజన రైతులు మీ పరిధిలోని సంబంధిత ఎంపీడీవోలను సంప్రదించి ప్రధానమంత్రి జన జాతీయ గౌరవ ఉద్ధరణ అభియాన్ పథకం నకు సంబంధించిన వివరాలు తెలుసుకొని మీ అభిరుచిని బట్టి మీకు కావలసిన పథకాలను ఎంపిక చేసుకొని దరఖాస్తుల సమర్పించాలని అన్నారు. సంబంధిత ఎంపీడీవోలు మరియు గ్రామ పంచాయతీ సెక్రెటరీలు గిరిజన గ్రామాలలో ముమ్మరంగా దండోరా (టముకు) ద్వారా ప్రచారం నిర్వహించి పోడుపట్టాగలిగిన గిరిజన రైతులను సబ్సిడీ ద్వారా లభించే ఈ పథకాల కొరకు అత్యధికంగా దరఖాస్తులు చేసుకునే విధంగా ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఏడి రవీంద్రనాథ్ ఠాగూర్, దుమ్ముగూడెం, చర్ల, అశ్వాపురం, బూర్గంపాడు మండలాలకు చెందిన పశువైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్య, దృఢ సంకల్పం, వినయమే విద్యార్థుల ఉన్నతికి మూలం

**-పూర్వ తానా అధ్యక్షులు తాళ్లూరి జయ శేఖర్**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** విద్యార్థులు జీవితంలో రాణించాలంటే విద్య, దృఢ సంకల్పం, వినయ గుణాలే మూలం అని తానా పూర్వ అధ్యక్షులు తాళ్లూరి జయ శేఖర్ అన్నారు. భద్రాచలంలోని రాజుపేటలో మోడల్ స్కూల్ "ప్లే పార్క్" ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా వస్తున్న శాస్త్ర సాంకేతిక రంగాలలోని మార్పులను సశాస్త్రీయంగా అధ్యయనం చేసి మానవాళి అభివృద్ధికి యువత కృషి చేయాలని, ఏదైనా సాధించాలంటే దృఢ సంకల్పం అవసరమని దానికి క్రికెటర్ యశస్వి జైస్వాల్ ఎదిగిన తీరును స్ఫూర్తిగా తీసుకోవాలని, ఎదిగిన కొద్ది ఒదిగి ఉండే లక్షణమే సంపూర్ణ వికాసానికి దారితీస్తుందని అన్నారు. అనంతరంతాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ తాళ్లూరి పంచాక్షరయ్య మాట్లాడుతూ ..విద్యార్థులు విద్యతోపాటు సత్యం, ధర్మం, న్యాయం మార్గాలలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాళ్ళూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ, కవి చిగురుమల్ల శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్ ఉషారాణి, దుమ్ముగూడెం ఎంఈఓ సున్నం సమ్మయ్య, శ్యామ్, ప్రభాకర్, లక్ష్మీ,లీలావతి, సిద్దులు,మాధవరెడ్డి, అశోక్, లలితతో పాటు పాఠశాల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విద్యార్థులు విద్యావకాశాలలో ఉన్నత లక్ష్యాలనునిర్దేశించుకోవాలి

**-మెరుగైన విద్య సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి**
**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**రఘునాధపాలెం జూలై 23 ప్రభాత వార్త:** విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోని, లక్ష్య సాధన కోసం పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని వంట షెడ్, వండుతున్న మధ్యాహ్న బోజనం, కూరలు, అన్నం, సాంబారు నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు రోజువారి మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని వంట సిబ్బందికి సూచించారు. పాఠశాలలోని పలు అంశాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ముందుగా పాఠశాలలో తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. స్కూల్ యూనిపామ్, పాఠ్య పుస్తకాలు, నోట్స్ బుక్స్ అన్ని వచ్చాయా, విద్యా బోధన ఎలా ఉంది, రోజు మంచిగా మధ్యాహ్న భోజనం ఇస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీసారు. విద్యార్థులతో ఇంగ్లీషు అక్షరాలు, పదాలు చదివించారు. అపై తొమ్మిదవ తరగతి విద్యార్థులకు టీచర్ లాగా కలెక్టర్ బోర్డు పై లెక్కలు వ్రాసి గణితం పాఠాలు బోధించారు. పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు అడిగి, విద్యార్థుల విషయావగాహన పరీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిమాట్లాడుతూ ..జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేలా లక్ష్యాలను పెట్టుకోవాలని, భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా బట్టిపట్టకుండా అర్ధం చేసుకొని చదువాలని సూచించారు. సైకిల్ నేర్చుకోవడం కోసం పడుతూ లేస్తూ ఎలాగైతే ప్రయత్నిస్తామో, అదే విధంగా విద్య పట్ల అనుమానాలు నివృత్తి చేసుకుంటూ మంచిగా చదువుకోవాలన్నారు. విద్యలో రెగ్యులర్ గా మనం వృద్ధిని సాధించాల్సి ఉంటుందని, మనతో మనం పోటీపడుతూ మన ఉన్నతికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. మనం చేయగలం అనే ధైర్యం ఉండాలని, ఇదే మనలను ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. అనంతరం పాఠశాల అంతా కలియ తిరిగి కావాల్సిన సదుపాయాలు ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న రెండు టాయిలెట్స్, విశాలంగా ఉన్న గ్రౌండ్, నూతనంగా మంజూరు అయిన బీసీ హాస్టల్ నిర్మాణ పనులను పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయు శ్రీమన్నారాయణ, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ హనుమంతరావు అధికారులు, తదితరులు పాల్గొన్నారు .




## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.తెల్లం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలం తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ముఖ్య అతిధిగా పాల్గొని చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మొత్తం 13 మంది లబ్ధిదారులకు రూ.13,10,508ల విలువ గల కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపీడీవో ఎన్.వివేక్‌రామ్, గిర్ధావర్ వెంకటేశ్వరరావు, నర్సింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న వారికి సహాయపడాలి

**-సమాజం లో మధ్యవర్తి గౌరవించ పడేలా కృషి**
**-అమ్మ మ్యాట్రిమోనీ మీడియేటర్స్ అసోసియేషన్**

**ఖమ్మం జూలై 22, ప్రభాత వార్త:** ఆల్ ఇండియా మ్యారేజ్ బ్యూరోస్ జేఏసీ రెండు రాష్ట్రాల వారధి అమ్మ మధ్యవర్తుల సంఘం అన్ని, మధ్య వర్తిత్వం ఇది వర్గాల మధ్య



గౌరవించ బడాలని సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావాలని అమ్మ మ్యాట్రిమోనీ మీడియేటర్స్ అసోసియేషన్ చైర్మన్ బి.ఎం.అర్జున్ రావు అన్నారు.ఆ సంఘం రెండవ ఆత్మీయ సమావేశం మంగళవారం నాగమ్మ గుడి వద్ద ఉన్న ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అర్జున్ రావు మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాలలో మ్యారేజ్ బ్యూరోస్ ఒక తాటిపైకి తీసుకువచ్చి



అమ్మాయి తరపున అబ్బాయి తరపున ఇరు వర్గాల మధ్య సంబంధం కుదిరించే విషయంలో సమన్వయం పరచడం , సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవడం , ఇబ్బందుల్లో వున్నవారికి ఆర్థిక సహాయం అందించడం , సమాజం లో మధ్యవర్తి గౌరవించ పడేలా కృషి చెయ్యడం , మ్యారేజ్ బ్యూరో వ్యవస్థకు గుర్తింపు వచ్చేలా కృషి చేస్తుందని అన్నారు . తమ సంఘం ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ మ్యాట్రిమోనీ మీడియేటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు ఖమ్మం , వరంగల్ , మహబూబాబాద్ , సూర్యాపేట , కొత్తగూడెం , భద్రాద్రి , నలగొండ జిల్లాల ప్రతి విధులు పాల్గొన్నారు .

## నేడు విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

**-ఎస్ఎఫ్ఐ.. ఏఐఎస్ఎఫ్.. పిడిఎస్ యు పిలుపు**
**-ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి**

**ఖమ్మం విద్యా విభాగం జూలై 22, ప్రభాత వార్త:** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని బుధవారం జరిగే రాష్ట్రవ్యాప్త బంద్ ను జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మంగళవారం సుందరయ్య భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మస్తాన్ పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని పెండింగ్లో ఉన్న 8158 కోట్ల స్కాలర్షిప్స్ రియంబర్స్ మెన్షన్ విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని, గురుకులాలకు జనరల్ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను లెక్చరర్ పోస్టులను ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని పలు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నేడు బంద్ ను నిర్వహిస్తున్నామని ఈ బంద్ విజయవంతం కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు విద్యావేత్తలు మేధావులు విద్యార్థులు తల్లిదండ్రులు సహకరించి బంద్ ను జయప్రదం చేయాలని, అదేవిధంగా బంద్ సందర్భంగా నిర్వహించే ర్యాలీలో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని నిద్రపోతున్నటువంటి ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపించే విధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్ పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, పక్ష విద్యార్థి సంఘాల నాయకులు వరుణ్ ,వినోద్, త్రినాధ్ ,లోకేష్, మనోజ్, లక్ష్మీనారాయణ, అనిల్, స్టాలిన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# యాక్ట్ ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహణ ఉండాలి

**జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ**

**ఖమ్మం జూలై22, ప్రభాత వార్త:** జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమానులు, చైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్లతో పి.సి.పి.ఎన్.డి.టి.యాక్ట్, ఎమ్.టి.పి యాక్ట్, బర్త్ డెత్ రిజిస్ట్రేషన్ యాక్ట్, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, ఆసుపత్రుల నిర్వహణ, వైద్యసేవలు, రోగుల భద్రత, రక్షణ, నిర్వహణ, రిజిస్ట్రేషన్ మొదలైన అంశాలపై కలెక్టరేట్లో అడిషనల్ కలెక్టర్ శ్రీజ సమీక్షా నిర్వహించారు. లింగ నిర్ధారణ చట్టంను స్కానింగ్ సెంటర్లో నిబంధనలు అమలవుతున్న తీరును నిరంతరం పరిశీలించాలని, గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం అమలు గురించి ప్రైవేట్ ఆసుపత్రుల యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. గర్భస్థ శిశవుగా వున్నపుడు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే పరీక్షలు చేసిన వారికి, చేయించిన వారికి చట్ట ప్రకారం జైలు శిక్ష, జరిమానా విధించబడుతుందని, అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరగుతుందని



తెలిపారు. ఆన్లైన్ పోర్టల్ లో కూడా నమోదు చేయాలనీ, లింగ నిర్ధారణ, పరీక్షలు చట్ట రీత్యా నేరమని, పుట్టబోయేది ఆడ మగ అని చెప్పడం, సంకేతాలు చూపెట్టడం కూడా నేరమని, జిల్లాలో 06 సంవత్సరాల వయసు గల ఆడపిల్లల శాతం క్రమక్రమంగా దిగజారిపోతున్నదని, అందుకు నైతిక, సామాజిక బాధ్యత అందరికి వర్తిస్తుందని, ఆసుపత్రుల నిర్వహణలో నాణ్యత, భద్రత, లైసెన్సులు, ప్రమాణాలు, వ్యర్థాల నిర్వహణ, రోగుల భద్రత, మొదలైనవి చాలా ముఖ్యమైనవని, ఆసుపత్రులు సరైన ప్రమాణాలతో పనిచేస్తున్నాయా, లేవా, నిర్ధారించడానికి నిరంతరం తనిఖీలు చేపట్టాలని, ఆసుపత్రిలో అందించే వైద్య సేవల నాణ్యతలను, వైద్యుల నైపుణ్యతలను, రోగుల సంరక్షణ, చికిత్సా, ఆసుపత్రికి సరైన లైసెన్సులు ఉన్నాయా,లేవా , ఆసుపత్రికి గుర్తింపు వుందా, లేదా, అగ్నిమాపక భద్రత, వ్యర్థాల నిర్వహణ, ఇన్ఫెక్షన్ నియంత్రణ, రోగుల భద్రత వంటి భద్రతా ప్రమాణాలను తనిఖీ చేయాలనీ, ఆసుపత్రిలో ఉత్పత్తి అయ్యే వ్యర్థ పదార్థాలను సరైన పద్ధతిలో నిర్వహించడం, తద్వారా పర్యావరణానికి హాని కలగకుండా చూడటం, రోగులకు సరైన చికిత్స అందించడం, వారి భద్రతను నిర్ధారించడం, ప్రమాదాలు జరగకుండా చూడటం ముఖ్యమన్నారు. ఫార్మసీలో



మందుల నిల్వ, గడువు తేదీలు, సరైన పద్ధతిలో నిర్వహించబడుతున్నాయా? లేదా? ఆసుపత్రి, క్లినిక్, ల్యాబ్‌లకు సరైన రిజిస్ట్రేషన్ ఉందా, లేదా, వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది హాజరు, పనితీరును తనిఖీ చేయాలని అన్నారు. ఆసుపత్రి యాజమాన్యం ఈ నియమాలను పాటిస్తూ, లోపాలను సరిదిద్దుకోవడం ద్వారా రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని, జిల్లాలో 519 హాస్పటల్స్ రిజిస్ట్రేషన్ అయి వున్నాయని, సాధారణ ప్రసవలు జరిగేలా జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని, వారానికి ఒకసారి ప్రజలకు ఉచిత వైద్య సేవలను శాంతి నిలయం లేదా కర్ణగిరి లలో అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. వెంకటరమణ, డా. చందు నాయక్, డా. రామారావు, డా. సుబ్బారావు, డా. బిందుశ్రీ, డెమో సుబ్రహ్మణ్యం, ఐ.ఎం.ఏ. డాక్టర్లు, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమానులు, చైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందజేయాలి

**-ఉపాధ్యాయులు ఖచ్చితమైన సమయపాలన పాటించాలి**

**-మణుగూరు ఏరియాలో పర్యటించిన జీఎం (ఎడ్యుకేషన్) మురళీధర్‌రావు**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 22 ః



విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేయాలని జీఎం (ఎడ్యుకేషన్) మురళీధర్‌రావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా సింగరేణి హైస్కూల్‌ను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఖచ్చితమైన సమయపాలన పాటించాలన్నారు. ప్రధానంగా సింగరేణి సంస్థ యజమాన్యం అందజేస్తున్న సదుపాయాలను సక్రమంగా ఉపయోగించుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలన్నారు. పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. తొలుత పాఠశాలలోని క్లాస్ రూంలు, కంప్యూటర్ ల్యాబ్, స్పోర్ట్స్ రూం, లైబ్రరీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణు,మస్తానయ్య, కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.




## ఉచితంగా ఇసుకను అందించాలి

అశ్వాపురం (ప్రభాతవార్త):



మండలంలోని ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత ఉండటం వలన లబ్ధిదారులు ట్రిప్పు మూడు వేలకు కొనుక్కునే దుస్థితి ఏర్పడుతుందని ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుకను గోదావరి నుండి తోలుకునే పర్మిషన్ ఇవ్వాలని నిరుపేదలైనటువంటి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు 3000 పెట్టి ఇసుక కొనాలంటే ఇబ్బంది పడుతున్నారని దీనిపై గౌరవనీయులైన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు , అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారందరికీ ఇసుక ఫ్రీ గా ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల నాయకులు దండి రాములు కోరారు ప్రభుత్వం ఇసుక ఫ్రీ గా ఇచ్చి ఇందిరమ్మ ఇండ్ల నిరుపేదలైనటువంటి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు.

## ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే ప్రత్యేక తనిఖీలు

**-సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**-మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 22 ః





ప్రజల్లోకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ ద్వారా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి అన్నారు. అయన మంగళవారం మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌లో నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎవరూన గ్రామంలోకి కొత్త వ్యక్తులు వచ్చినా, అనుమానితులు కన్పించిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు ఉన్నా మీకు అనుమానం కలిగిన నిషేధిత వస్తువులు కన్పించినా వెంటనే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రధానంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి లాంటి వాటికి అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నరు. తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలని అన్నారు. ముఖ్యంగా ప్రజలు సైబర్ క్రైమ్‌పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ద్విచక్రవాహనాలపై వెళ్లేటప్పుడు ఖచ్చితంగా హెల్మెంట్ ధరించాలని అన్నారు. ఈ తనిఖీల్లో 42 ద్విచక్రవాహనాలు, 4 ఆటోలు, రూ.25వేల విలువగల మద్యంబాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు, అశ్వాపురం సిఐలు నాగబాబు, అశోక్‌రెడ్డి, ఎస్సైలు రంజిత్, మధుప్రసాద్, సురేష్, మనిషా, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎఆర్‌వి వ్యాక్సిన్ కార్యక్రమం

అశ్వాపురం (ప్రభాతవార్త):



మొండికుంట గ్రామంలోని పల్లె దావఖానా నందు మొండికుంట మల్లెల మడుగు పరిసర గ్రామాల ప్రజలకు మంగళవారం రోజున ఎంఎల్‌హెచ్‌పీ బేబీ ఆధ్వర్యంలో కుక్కకాటు,కోతి కాట్ల కు గురైన వారికి యాంటీ రాబిస్ వాక్సి న్ వేశారు. మొండికుంట పల్లె దావఖానా నందు ప్రతి మంగళవారం, శుక్రవారం రోజున యాంటి రాబిస్ వాక్సి నేషన్ కార్యక్రమం నిర్వహిస్తామని, గాయాల బారిన పడిన వారు తప్పకుండా వచ్చి వాక్సి న్ వేయించుకొని రాబిస్ వ్యాధి కి గురి కాకుండా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లలిత కుమారి, ఆశా వర్కర్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ర్త్రాష పంచాయత్ పరిషత్ పినపాక నియోజకవర్గం కన్వీనర్, కో- కన్వీనర్‌ల నియమాకం


మణుగూరు, ప్రభాతవార్త, జూలై 22 ః



తెలంగాణ రాష్ట్ర పంచాయత్ పరిషత్ మహిళా విభాగం పినపాక నియోజకవర్గం, మణుగూరు మండల కమిటీ కన్వీనర్ల, కో-కన్వీనర్లను నియమించినట్లు ఆ పరిషత్ ఛైర్మన్ ఎంఎ జలీల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పినపాక నియోజకవర్గ కన్వీనర్‌గా అత్తర్పున్నీసా, కో-కన్వీర్‌గా కె. వసంత, మణుగూరు మండల కన్వీనర్‌గా పూనెం సరోజ, కో-కన్వీనర్‌గా బొడ్డు సౌజన్యలను నియమించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురిజాల గోపి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన కమిటీ కన్వీనర్లు, కో-కన్వీనర్లు మాట్లాడుతూ తమకు పదవులు రావడం సంతోషంగా ఎందని, ప్రత్యేకంగా రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, , జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ పసుపులేటి వీరబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురిజాల గోపిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్‌కి శాలువాతో సత్కారం

కరకగూడెం, ప్రభాతవార్త:



మండలంలోని రైతు వేదికలో రైతులతో సమావేశానికై ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి మండలానికి విచ్చేసిన సందర్భంగా వారిని స్వగృహానికి ఆహ్వానించి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బాలశౌరి,టీపీసీసీ సభ్యులు డాక్టర్.చందా సంతోష్ కుమార్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలూరీ కోటేశ్వరరావులతో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సే న్ శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎక్స్‌లెంట్‌లో జాతీయ పతాక దినోత్సవం..

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 22 ః



మణుగూరు ఎక్స్ లెంట్ హైస్కూల్ నందు మంగళవారం జాతీయ పతాక, జాతీయ మామిడి పండ్ల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కరస్పాండెంట్ ఖాదర్ జాతీయ పతాక దినోత్స వం యొక్క ప్రధాన్యతను విద్యార్థులకు వివరించారు. మామిడి పండ్ల పోషక విలువలపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు

అశ్వాపురం (ప్రభాతవార్త):




అశ్వాపురం రైతు వేదిక లో వ్యవసాయ శాఖ మరియు ఇఫ్కోకంపెని వారు సంయుక్తంగా రైతులకు నానో యూరియా, నానో డి ఎ పి వాడకంపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ నానో ఎరువులు మొక్కల మీద పిచికారి చేసినప్పుడు స్టోమాటా ఇతర మార్గాల ద్వారా లోపలికి ప్రవేశించి కణాలతో సమ్మిళితం అవుతుందని.ఇలా వాడకం వలన మొక్కలు దృఢత్వాన్ని పొంది అధిక ప్రయోజనాలు చేకూరుతాయని,దిగుబడులు కూడా ఆశాజనకంగా ఉంటాయని వారు తెలిపారు.ఈ సందర్భంగా పత్తి సాగు లో మెలుకువలు కూడా రైతులకు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల వ్యవసాయ అధికారి మహేశ్ చంద్ర ఛటర్జీ, ఎడీఏ తాతారావు,ఇఫ్కో కంపెనీ మేనేజర్,రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మెన్ అన్వేష్ రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని దివ్యాంగులు ఎమ్మెల్యేకు వినతి

**ఇల్లందు, అర్బన్, జులై 22, ప్రభాతవార్త :**

ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని వికలాంగ సంఘ అధ్యక్షుడు ముజాహిద్ అలియాస్ ఆటో సాజన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కాళ్లు పట్టుకొని ప్రాధేయపడ్డారు. మంగళవారం 33 మంది వికలాంగుల తో ఎమ్మెల్యే కోరం కనకయ్య కలసి వినతి పత్రం అందజేసి వారిబాధలను తెలియజేశారు. సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉంటున్న మేము అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇంటి యజమానులు మా పరిస్థితులను చూసి ఇల్లు ఖాళీ చేయమని ఒత్తిడి చేయడం మూలాన మరో ఇల్లు దొరకక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 150 సంవత్సరాలు పైగా చరిత్ర కలిగిన ఇల్లందు ప్రాంతంలోని నివాసం ఉంటున్న తాము సొంత ఇల్లు లేక అవస్థల పాలవుతున్నామన్నారు. ఇప్పటివరకు అనేక ప్రభుత్వాలు ఎమ్మెల్యేలు



మారిన వికలాంగుల సమస్యలను పట్టించుకోలేదని మీరైనా మా సమస్యలను గుర్తించి వికలాంగుల సొంతింటి నెరవేర్చాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య ఎంతమంది వికలాంగులు ఉన్నారు వారికి సంబంధించిన పూర్తి వివరాలను అందజేయాలని కలెక్టర్ అటు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ముజాహిద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వికలాంగ సంఘ పట్టణ మండల కార్యదర్శి గుడిమెట్ల నరసయ్య, డి ఆర్, షమీం, రవి, ఎజ్జు సాయి ప్రవీణ్ సాయి కిరణ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా దాశరధి జయంతి..

**ఇల్లందు టౌన్, జూలై 22, ప్రభాతవార్త:**

సాహితీ దిగ్గజం దాశరధి కృష్ణమాచార్య చిత్రపటానికి పూలమాలవేసి ఆయన జయంతిని మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జగదాంబ సెంటర్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నేత దిండిగల రాజేందర్ మాట్లాడారు. కవిగా, రచయితగా ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అక్షరయుద్ధం సాగించారన్నారు. పీడిత ప్రజల గొంతుకగా జీవించిన దాశరధి తెలంగాణ ఉద్యమస్ఫూర్తికి ప్రతిరూపంగా మారారన్నారు. దాశరధి పోరాటస్ఫూర్తిని భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. రంగనాథ్, జాఫర్ హుస్సేన్, జెకె శ్రీనివాస్, నబి, జబ్బార్, గిన్నర్ రాజేష్, హరికృష్ణ, హరిప్రసాద్, కటకం పద్మావతి, వీరస్వామి, సనా రాజేష్, శివ, కుమార్, చాంద్, నిఖిల్, ఉపేందర్ తదితరులు ఉన్నారు.



# విద్యార్దుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**-విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలి**

**-మెనూపకారం విద్యార్థులకు వేడిగా ఉన్న ఆహారాన్ని వడ్డించాలి**

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**





**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

వర్షాకాలం నడుస్తున్నందు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చదువుతోపాటు వారి ఆరోగ్య పరిరక్షణ పట్ల శ్రద్ధ చూపి తప్పనిసరిగా మెనూ పాటించి వారి విద్యాభ్యాసం పట్ల హెచ్ఎం ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం దుమ్ముగూడెం మండలంలోని మంగువాయిబాడువా బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల పరిసరాలు తరగతి గదులు, వంటశాల, పిల్లలకు వడ్డిస్తున్న ఆహార పదార్థాలను, స్టోర్ రూమ్ లోని సామాగ్రి లైబ్రరీలోని పుస్తకాలు, డార్మెటరీ మరియు విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాలను ఆయన పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల విద్యాభ్యాసం పటిష్టపరచడానికి ఉద్దీపకం2 ప్రవేశ పెట్టడం జరిగిందని, ఉపాధ్యాయులు తప్పనిసరిగా పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధించాలని, గత సంవత్సరం ఉద్దీపకము వర్క్ బుక్ ప్రవేశ పెట్టడం వలన ఒకటో తరగతి నుంచి 5వ తరగతి పిల్లల వరకు విద్యాభ్యాసం చాలావరకు పటిష్టంగా ఉందని అన్నారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పరంగా వారు భవిష్యత్తులో ఏ రంగాన్ని ఎంచుకుంటారో దానికి సంబంధించిన అంశాలను వివిధ శాఖల అధికారుల చేత అవగాహన కల్పించడానికి ప్రతినెల రెండుసార్లు ప్రతి ఆశ్రమ పాఠశాలల్లో నిర్వహించే విధంగా చర్యలు చేపడుతున్నామని, విద్యార్థినిలు తప్పనిసరిగా కెరీర్ గైడెన్స్ అవగాహన సదస్సులో అధికారులు చెప్పే సలహాలు, సూచనలు శ్రద్ధతో విని అవగాహన చేసుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం ప్రతిరోజు బోధించే పాఠ్యాంశాలతో పాటు అదనంగా ఒక పీరియడ్ విద్యార్థినిలకు ఇష్టమైన వ్యాసరచన, క్విజ్, నాటికలు, ఏకపాత్రాభినయం, కుట్లు, అల్లికలు సంబంధించిన కళలపట్ల అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. వాటికి సంబంధించిన ప్రణాళికలు రూపొందించి అన్ని పాఠశాలలకు పంపిస్తామని ఉపాధ్యాయులు తప్పనిసరిగా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం లైబ్రరీలోని పుస్తకాలను పరిశీలించి విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను మాత్రం అందుబాటులో ఉంచాలని హెచ్ఎంకు సూచించారు. వర్షాకాలం నడుస్తున్నందున విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరిస్తూ ఉంటాయని కనుక రాత్రిపూట విద్యార్థులు ఎవరు బయటకు రాకుండా చూడాలని, వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించి ప్రతిరోజు వంటగది శుభ్రం చేసి మెనూ ప్రకారము విద్యార్థులకు వేడిగా ఉన్న ఆహారాన్ని వడ్డించాలని, ప్రతిరోజు తాజా కూరగాయలతో వంట చేయాలని, స్టోర్ రూమ్ లో ఉన్న వస్తువులు పాడు కాకుండా చూడాలని, ఎక్స్పైరీ డేట్ అయిన వంట సామానులు ఉంటే వెంటనే వాటిని తీసివేయాలని అన్నారు. పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉండేలా చూడాలని, పాఠశాల చుట్టూ వర్షపు నీరు నిలవకుండా సైడ్ డ్రైన్లు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పిల్లలు ఎవరైనా అస్వస్థతకు గురి అయితే వెంటనే వారిని దగ్గరలో ఉన్న పీహెచ్సీకి తరలించి వైద్య పరీక్షలు చేయించాలని, హెచ్ఎం మరియు వార్డెన్, ఉపాధ్యాయులు, ఇబ్బంది అందరూ స్థానికంగా ఉండి విధులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వీరమ్మ, డిప్యూటీ వార్డెన్ నాగేశ్వరరావు, సబ్జెక్ట్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి దేవస్థానంకు చెందిన షాపుల లైసెన్స్‌ల కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు చెందిన వ్యాపార షాపుల లైసెన్స్‌ల కొరకు ఈ నెల 28న బహిరంగ వేలంపాట నిర్వహించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. దసరా మండపం వద్ద గల షాపులు, విస్తా కాంప్లెక్స్ వద్ద గల షాపులు, తాతగుడి సెంటర్‌లోని షాపులు, పర్ణశాలలోని షాపులు లైసెన్స్‌ల కొరకు ఈ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని కావున ఆసక్తి గల వారు మధ్యాహ్నం 3 గంటలకు దేవస్థాన కార్యాలయం (తానీషా కళ్యాణ మండపం) వద్ద రావాలని తెలియజేశారు. దేవస్థానంకు బాకీ ఉన్నవారు, తగాదా ఉన్నవారు పాటలో పాల్గొనుటకు అనర్హులని వెల్లడించారు. ఇతర వివరాలకు 08743-232428, 9515545354లు, లేదా కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని కోరారు.

## ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# కాంట్రాక్ట్ కార్మికులందరిని కొనసాగించేలా చూడండి

**- ఎమ్మెల్యేకు కాంట్రాక్ట్ కార్మికుల వినతి**

**ఇల్లందు, అర్బన్, జులై 22, ప్రభాతవార్త:**



కేటిసి, జెకె సివిల్, రైల్వే సైడింగ్, సోలార్ తదితర డిపార్ట్మెంట్లలో మ్యాన్ పవర్ తగ్గించకుండా పాత టెండర్ ప్రకారమే పనులు కల్పించే విధంగా ఇల్లందు ఏరియా సింగరేణి అధికారులతో మాట్లాడి తమకు న్యాయం చేయాలంటూ కాంట్రాక్ట్ కార్మికులు మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్యని కలిసి వినతి పత్రం అందజేశారు. సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికుల సంఘం నాయకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఈ కార్మికులకు పని కల్పించే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇల్లందు సోలార్ ప్లాంటులో 10 సంవత్సరాలు టెండరు నాలుగు సంవత్సరాలు అయ్యింది పనిచేయబట్టి. కేవలం కార్మికులందరినీ నైట్ షిఫ్ట్ చేయించాలనే కంపెనీ ఆలోచనను విరమించుకొని మూడు షిఫ్టు నడిచే విధంగా జిఎం గారి తోటి మాట్లాడి ఈ విషయాన్ని పరిష్కరించి 30 మంది సోలార్ కార్మికులకు వెంటనే ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను రామకృష్ణ చొప్పరి శీను రాజు ప్రేమ్ సింగ్ దల్ సింగ్, హమీద్ తదితరులు పాల్గొన్నారు

# పేద పిల్లల పెళ్లికి ప్రభుత్వం భరోసా: ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు, జులై 22, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో నిరుపేదల ఇంట్లో ఆడపిల్లల పెళ్లికి కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లతో భరోసా ఇస్తున్నదని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం స్థానిక జెకె కాలనీలోని సీఈఆర్ క్లబ్ లో కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, నూతన రేషన్ కార్డులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్క కుటుంబం అధైర్యపడవద్దనేదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఇల్లందు మండలంలో కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ 100 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణి చేయడం జరిగిందని, అదేవిదంగా 4000 రేషన్ కార్డులను అందజేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కోట రవి కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్, డిసిసిబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, పిఏసీఎస్ డైరెక్టర్ కిన్నెర నర్సయ్య, ఎమ్మెల్యే పిఏ రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల రవాణా సౌకర్యార్థం బీటీ రోడ్లు

**- ఎమ్మెల్యే జారే**

**దమ్మపేట రూరల్ ,జూలై 22 ప్రభాతవార్త :**

పల్లె ప్రజల రవాణా సౌకర్యార్థం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం బిటి రోడ్లు, సిసి రోడ్ల నిర్మాణం చేపడుతుందని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదినారాయణ అన్నారు. మంగళవారం దమ్మపేట మండలంలో రూ : 8.42 కోట్ల విలువైన బిటి రోడ్ల అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాల శ్రీకారం చుట్టారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు కల్పించడమే కాకుండా వారి అవసరం తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని తెలిపారు. బీటీ రోడ్లతోపాటు వ్యవసాయ రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు ఉపయోగపడే విధంగా గ్రావెల్ రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ భగవాన్ రెడ్డి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంపీ ఓ రామారావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణసాగర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కేరళ మాజీ ముఖ్యమంత్రికి ఘన నివాళి

**దమ్మపేట రూరల్ జూలై 22 ప్రభాతవార్త :**

సిపిఎం పార్టీ అగ్ర నాయకులు కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, పార్టీ మాజీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వి. ఎస్.అచ్యుతానందకు దమ్మపేట సిపిఎం కార్యాలయం సుందరయ్య భవన్ లో పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల శోభన్ బాబు అధ్యక్షతన వి .ఎస్. అచ్యుతానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ముందుగా మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో దొడ్డ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దివంగత నేత కేరళ మాజీ ముఖ్యమంత్రి సిపిఎం మాజీ పోలిట్ బ్యూరో సభ్యులు అనారోగ్యంతో మృతి చెందారని ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఆయన పేదల కోసం, కష్టజీవుల కోసం జీవితమంతా ఎర్రజెండా ఎదుగుదల కోసం పనిచేశారని కార్మికుడిగా జీవితం ప్రారంభించి అంచలంచెలుగా ఎదిగి కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 2006 నుంచి 2011 వరకు పనిచేశారని పేదలకు భూములు పంచి ఆదర్శనీడిగా గొప్ప విప్లవకారుడిగా ప్రజల గుండెలలో జీవించారని తెలిపారు. కార్యక్రమంలో మురహరి రఘు, కొడుకు శ్రీనివాసరావు తంగేళ్ల మూడి రమేష్, కొలికి పోగు సుమంత్, కొలూరి రామకృష్ణ, తోడెం పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# హైస్కూల్‌లో కవి దాశరథి జయంతి వేడుక

**అశ్వారావుపేట రూరల్, జూలై 22 ప్రభాతవార్త:**

తెలంగాణా కవి దాశరధి కృష్ణమాచార్యుల జయంతి వేడుకలను అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు పుల్లయ్య, దుర్గయ్య ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత అధ్యక్షతన జరిగిన జయంతోత్సవ సభలో ఆమె మాట్లాడుతూ జన్మజన్మాల బూజు నిజాం అంటూ నాటి నిజాం పాలన పై ఎక్కుపెట్టిన అస్త్రంలా విమర్శలు గుప్పిస్తూనే నా తెలంగాణా కోటిరతనాల వీణ అంటూ తెలంగాణా కలను సాకారం చేయాలని కోరుతూ నిద్రాణమై ఉన్న తెలంగాణా సమాజాన్ని మేల్కొల్పిన గొప్ప కవి అని అన్నారు. ప్రముఖ సాహితీవేత్త సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు మాట్లాడుతూ ఉద్యమమే ఊపిరిగా జీవిస్తున్న కాలంలో కలిగిన కష్టాల తిమిరంతో సమరం చేసి అగ్నిధారలు కురిపించిన కవి దాశరధి అని, తాత్విక చింతనకు ఆయన రాసిన గాలిబ్ గీతాలు అద్దం పడతాయని, సర్వమానవ సౌభ్రాతృత్వం ఆయన కవిత్వ సిద్ధాంతమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సెప్టింక్ ట్యాంక్ నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

**అశ్వారావుపేట రూరల్, జూలై 22 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట పురపాలక సంఘ పరిధిలోని సెప్టింక్ ట్యాంక్ నిర్వాహకులు నిబంధనలు పాటించాలని మున్సిపల్ కమీషనర్ నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సెప్టింక్ ట్యాంక్ నిర్వాహకులతో కమీషనర్ నాగరాజు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సెప్టింక్ ట్యాంక్‌లో లోడ్ చేసిన వ్యర్థాలను ఊరికి దూరంగా పోయాలని, సైడ్ కాలువలో, జనా వాసాల వద్ద పోయరాదన్నారు. అంతే కాకుండా వ్యర్థాలను తీసుకు వెళ్ళేటప్పుడు లీకుడు కాకుండా ట్యాంక్ వాల్స్ సరిచేయాలని, డ్రైవ్ చేసే వారు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ఆర్‌సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్, రోడ్డు ట్యాక్స్‌తో పాటు మున్సిపల్ పరిధిలో రిజిస్ట్రేషన్ అయి ఉండాలన్నారు. క్రమంలో మీకు ప్రభుత్వం నుండి అందే ఫలాలు మీకు అందించే ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.



# వరి పొలంలో అజోల్లా జాతి మొక్కలు వేయడంతో మేలు

**- ఏవో వెంకటేశ్వర్లు**

**పినపాక, ప్రభాతవార్త, జూలై 22:**

అజోల్లా ఫెర్న్ జాతి మొక్కను వరి పొలాల్లో వేయటం వలన పొలం అంతటా విస్తరించి గాలిలోని నత్రజనిని నేలలో స్థిరీకరిస్తుందని తద్వారా వరి పంటకు మేలు జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జానంపేట గ్రామంలో ఆయన జానంపేట,పినపాక క్లస్టర్ ఏఈఓలు నాగేశ్వరరావు రమేష్,స్థానిక రైతులతో కలిసి అజోల్లా కల్చర్ జాతి మొక్కను ఇటీవల నాట్లు వేసిన వరి పొలాల్లో వదిలారు. అనంతరం ఏఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అజోల్లా ఫెర్న్ జాతి మొక్కలను వరి పొలాల్లో వేయటం వలన ఎరువుల ఖర్చు తగ్గించడమే కాకుండా నేలలో సేంద్రియ పదార్థాలు కూడా పెరిగి పంట దిగుబడి పెరుగుతుందన్నారు. పాడి రైతులు పాలిచ్చే పశువులకు దీన్ని దాణగా వేయడం వలన పాలలో వెన్న శాతం కూడా పెరుగుతుందని తెలిపారు.అజోల్లా కల్చర్ ఉచితంగా ఇస్తామని కావలసిన రైతులు జానంపేట రైతువేదికలో సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జానంపేట గ్రామ రైతులు సూరినేని సత్యనారాయణ, వెల్లంకి నర్సింహారావు, డి.సుబ్బరాజు,గంట శ్రీరామ్,సాగి నవీన్ రాజు తదితరులు పాల్గొన్నారు.






# బంకు నిర్మాణం ఆపాలని వినతి పత్రం

**దమ్మపేట రూరల్ జూలై 22 ప్రభాతవార్త :**



దమ్మపేట బస్టాండ్ ప్రాంగణంలో నిర్మిస్తున్న పెట్రోల్ నిర్మాణాన్ని ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా నిర్మిస్తున్నారని, పంచాయతీ అనుమతులు పరిశీలించి బంక్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కార్యదర్శి సంజీవరెడ్డికి దమ్మపేట గ్రామస్తులు వినతి పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో పగడాల రాంబాబు, ఎస్.కె రహీం, నల్లగట్ల సత్యంబాబు, దాసరోజు రామారావు, జగన్, వెంకటేశ్వరరావు, చందు, నాగు,మహేష్, చిలక శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.

# రహదారిపై అడ్డుగా పడిన చెట్టును తొలగించిన యువకులు

**దమ్మపేట రూరల్ జూలై 22 ప్రభాతవార్త :**



దమ్మ పేట, పాల్వంచ రహదారి అంకంపాలెం ముత్యాలమ్మ గుడి సమీపంలో వర్షానికి చెట్టు విరిగి రహదారిపై పడిపోయింది. చెట్టు రహదారిపై అడ్డుగా పడిపోవడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. అటుగా వెళుతున్న కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సోయం చరణ్ కొంత మంది అంకంపాలెం యువతతో కలిసి అర్హదారిపై అడ్డంగా పడిపోయిన చెట్టును తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేయడం జరిగింది. చెట్టును తొలగించి ట్రాఫిక్ సమస్యను తీర్చినందుకు ప్రయాణికులు యువతకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# షెడ్యూల్ క్యాస్ట్ రైతులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం

**అశ్వారావుపేట రూరల్, జూలై 22 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట ఉద్యాన పరిశోధనా స్థానం ఆధ్వర్యంలో భారతీయ చిరు ధాన్యాల పరిశోధన సంస్థ సౌజన్యంతో ఎస్సీ (షెడ్యూల్ క్యాస్ట్)కి చెందిన రైతులకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ద్యానశాఖ శాస్త్రవేత్త ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో వివిధ ఉద్యాన పంట మొక్కలు అనగా మామిడి, కొబ్బరి, సపోట, జమ, పనస, కరివేపాకు మొక్కలను ఒక్కో రైతుకు 10 చొప్పున 300 మందికి అందజేయడం తో పాటు వాటి పెంపకం గురించి ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి, ఔత్సాహిక రైతులు వారి వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. ఇందుకోసం రైతు ఆధార్ కార్డు, భూమి పాస్ పుస్తకం, జిరాక్స్ తో స్థానిక కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు.

## రైతు సంఘం తల్లాడ మండల కార్యదర్శిగా నల్లమోతు మోహన్ రావు..

తల్లాడ, జులై 22, ప్రభాతవార్త:



రైతు సంఘం తల్లాడ మండల కార్యదర్శిగా మండల పరిధిలోని గోపాలపేట గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు ఎన్నికయ్యారు. బుధవారం తల్లాడలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయనను మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారం కోసం రైతు సంఘం అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వాలు రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. తనను నియమించినందుకు జిల్లా కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఓర్సు రమేష్

తల్లాడ, జులై 22, ప్రభాతవార్త:



మధిరలో 19, 20 తేదీల్లో జరిగిన సిపిఐ ఖమ్మం జిల్లా 23 మహాసభల సందర్భంగా తల్లాడక చెందిన ఓర్సు రమేష్ ను జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు. గత కొన్ని సంవత్సరాలు గా తల్లాడలో సిపిఐ బలోపేతం కోసం కృషి చేసిన రమేష్ జిల్లా కౌన్సిల్ కి ఎంపిక కావటం సిపిఐ శ్రేణులో ఉత్సాహం నింపింది. తల్లాడ మండలంలో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీని ముందుకు నడిపిస్తున్న రమేష్ ఎన్నిక పట్ల సిపిఐ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

## యూరియా కొరత లేదు, రైతులు అధైర్యపడవద్దు..

**- డిఏవో పుల్లయ్య**

**- వ్యవసాయేతరాలకు యూరియా వాడవద్దు, అమ్మవద్దు..**

కొణిజర్ల జూలై 22 ప్రభాతవార్త:




మండల పరిధిలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో వున్నదని, రైతులు అధైర్య పడొద్దని, వ్యవసాయేతరాలకు వాడవద్దు, అమ్మవద్దని డివిజనల్ వ్యవసాయ అధికారి పుల్లయ్య రైతులు, డీలర్లకు సూచించారు. మంగళవారం మండల పరిధిలో కొణిజర్ల, గోపవరం గ్రామాల్లో ఎరువుల దుకాణాలను, డివిజనల్ వ్యవసాయ అధికారి పుల్లయ్య, స్థానిక ఏవో డి బాలాజీతో కలిసి తనికీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు కావలిసిన యూరియా అందుబాటులో ఉన్నదని, తక్షణ అవసరానికి మాత్రమే తీసుకొని వెళ్ళాలని, యూరియా కొరత వస్తదని పంట కాలానికి మొత్తం ఒకసారే తీసుకొని వెళ్ళాలి అని కొందరు రైతులు ప్రయత్నం చేస్తున్నారు, మనకు కేద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే యూరియా నెల వారి కోటాలో మాత్రమే పంపిస్తారు, కావున రైతులు గమనించి ఇప్పుడు వున్న అవసరాలకు మాత్రమే తీసుకొని వెళ్తే మిగిలిన రైతులకు అందరికి సరి పోతుందని, డీలర్స్ కూడా వారి షాప్ లో స్టాక్ ఎంత ఉందన్నది బయట బోర్డు మీద రాసి ఉంచాలని, ప్రతి రైతుకు ఎంత భూమి వున్నా 4 బ్యాగ్ లు కంటే ఎక్కువ ఇవ్వొద్దని, ఆధార్ కార్డు లేకుండా యూరియా ఎవ్వరికీ ఎవ్వవద్దు, రైతులు బయట మండలం రైతులు వస్తే ఇవ్వవద్దని, ప్రతి మండలం లో యూరియా వుంది, వాళ్ళు యూరియాని వ్యవసాయేతర అవసరాలకు వాడే అవకాశం వుంది ,అంటే నకిలీ పాలు, చేపల చెరువులలో క్వారీలు, బాంబుల తయారీలో యూరియా వాడే అవకాశం వుంది. కావు న డీలర్లు ఎవ్వరు రైతులకు ఇతర ఎరువులు బలవంతంగా లింక్స్ పెట్టవద్దు, రైతులు ఎవరు అయినా పిర్యాదు చేస్తే ఎరువుల చట్ట ప్రకారం వారి మీద చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. రైతులు కూడా యూరియా వాడకం వలన అవగాహన కలిగి ఉండాలి మొతాదుకి మించి యూరియా పంటలకు వెయ్యటం వలన ఉపయోగం కంటే, నష్టం ఎక్కువ ఉంటుందని, భూమి సారం పోతుంది, భీమి భౌతిక స్థితి మారుతుంది, చీడ పీడలు బాగా పెరిగి పెట్టుబడి పెరిగి దిగుబడులు తగ్గుతాయి, భీమిలో క్షార గుణం పెరుగుతుంది, అందుకని తక్కువ రేటు వుంది అని ఎక్కువ యూరియా వేయుటం వలన నష్టం అన్నది రైతు సోదరులు గ్రహించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఆయా ఎరువుల దుకాణాల డీలర్లు ఉన్నారు.

## పంచాయితీలకు సొంత భవనాలు నిర్మిస్తాం

**- అర్హులైన వారందరికీ అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తాం**

**- పేద రోగులకు వరం సీఎంఆర్ఎఫ్**

**- స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలి**

**- విజయ దుందుభి మోగించి సత్తాను చాటి చెప్పాలి**

**- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**



కామేపల్లి, జూలై 22 ప్రభాతవార్త:



సొంత భవనాలు లేని గ్రామ పంచాయతీలకు సొంత భవనాలను మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనక య్య అన్నారు. ఎన్ని అవాంత రాలు ఎదురైనా రాష్ట్రంలో ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తామని స్పష్టం చేశారు. మంగళవారం కామేపల్లి మండలం ఊట్కూ రు గ్రామంలో ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ నిధులు రూ.20 లక్షల తో నిర్మిస్తున్న గ్రామ పంచాయ తీ భవన నిర్మాణానికి, రూ.16 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు, సైడ్ డ్రైన్ నిర్మాణాలకు మంగళవారం శంకుస్థాప న చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కమ్యూనిటీ హాల్ లో సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశా రు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకుల తప్పు డు నిర్ణయాల వల్ల అప్పుల ఊబిలో కూరకపోయిందని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతి న్నదని తెలిపారు. అయినా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. పేదలు వైద్యం చేసుకుంటే వారికి సీఎం సహాయ నిధి చెక్కులను అందించి ఆదుకుంటున్నామని చెప్పారు. త్వరలో స్థానిక సంస్థ ల ఎన్నికలు జరగనున్నాయని కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ కమి షన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, సొసైటీ చైర్మన్లు పుచ్చకాయల వీరభద్రం, ధనియాకుల హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ఫత్తే అహ్మద్, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్ల పూడి రాంబాబు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయ ణ, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షు లు రెడబోతు గోపిరెడ్డి, మాజీ ఎంపీపీలు జర్పల లక్ష్మణ్, మాలోత్ సరిరాం నాయక్, మాజీ ఎంపిటిసిలు సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, దొడ్డిగర్ల సుందరం, రాంరెడ్డి జగన్నాథ్ రెడ్డి, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, ఏవో బి. తారాదేవి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్లా మల్లయ్య, మార్కెట్ కమి టీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, నాయకులు తోటకూరి శివ య్య, బానోత్ నరసింహ నాయక్, దేవండ్ల రామకృష్ణ, రాయల లక్ష్మయ్య, పోట్ల శ్రీకాంత్, మద్దినేని రమేష్ బాబు, సిపిఐ జిల్లా నాయకు రాలు ఏపూరి లతా దేవి, బి ఆర్ ఎస్ నాయకులు కొనకంచి శంకర్ తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు

**- నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణాలు ఉండాలి**

**- త్వరితగతిన ఇంటి నిర్మాణాలు చేపట్టాలి**

కారేపల్లి జులై 22 ప్రభాతవార్త :

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలనిత్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేయాలని ఇంచార్జ్ ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టి చంద్రప్రకాష్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావులు అడ్డగోడ ఐలయ్య అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి గుగులోత్ నెహ్రూ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఇందిరమ్మ కమిటీ సభ్యులు 73మంది లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన వారు వీలైనంత ఇంటి నిర్మించే స్థలాన్ని ముందు చదును చేసి సిద్ధంగా ఉంచాలని.. త్వరగా ఇంటి నిర్మాణం పనులు మొదలుపెట్టాలని సూచించారు. నిర్దేశిత కొలతల ప్రకారం ఇంటి నిర్మాణం చేయాలని.. ఏమైనా సందేహాలు ఉంటే హౌసింగ్ ఏఈని సంప్రదించాలని తెలిపారు. ఇందిరమ్మ యాప్ సర్వే సమయంలో సొంత జాగా చూపిన ప్రాంతంలో లబ్ధిదారుడే స్వయంగా ముగ్గు పోసుకోవాల్సి ఉంటుందన్నారు. ముందు లబ్ధిదారుడు చూపించిన స్థలంలో కాకుండా మరోచోట ఇల్లు కట్టుకుంటానంటే ఆ ఇంటిని అధికారులు రద్దు చేస్తారన్నారు. ముగ్గు పోసిన తర్వాత గ్రామ కార్యదర్శికి సమాచారం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. కార్యదర్శి క్షేత్రస్థాయికి వచ్చి ఫొటోలు తీసి ఆన్లైన్లో అప్లోడ్ చేస్తారు. అనంతరం నిర్మాణ ప్రదేశాన్ని జియో ట్యాగింగ్ చేస్తారు. ముగ్గు పోసే సమయంలో ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం ఉండదు. పునాది పూర్తయిన తర్వాతే తొలి విడతలో రూ.లక్షను లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారని తెలిపారుకనీసం 400 చదరపు అడుగుల స్థలంలో ఇంటిని నిర్మించుకోవాల్సి ఉంటుందన్నారుప్రతి ఇంటికి 8 ట్రాక్టర్ల ఇసుకను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకు సంబంధించిన కూపన్లను ఎమ్మార్వో కార్యాలయంలో కూపన్ల ద్వారా అందజేస్తారన్నారుమండలంలో ఇటీవల మంజూరైన లబ్ధిదారులకు ప్రత్యేకంగా నీటినిర్మాణాల విషయమై అవగాహన కల్పిస్తామన్నారు. ఇంటి నిర్మాణం కోసంఏ విధంగా ఇల్లు నిర్మించుకోవాలి అనే విషయం తెలియజేస్తూ 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా 600 చదరపు అడుగులు మించకుండా ఇల్లు నిర్మాణం చేసుకోవాల్సి ందిగా కోరారు.. ముగ్గుపోసే ముందు తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శి తోటి సంబంధిత యాప్లో ఫోటోలు తీసి అప్లోడ్ చేసిన పిదపనే డబ్బులు పడటానికి వీలవుతుందని అన్నారు. ఇల్లు నిర్మాణం అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేసిన వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారులు అప్పులు చేయకుండా మంజూరైన పైకంతో నిర్మాణ పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సురేందర్ కారేపల్లి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోల గాని శ్రీనివాస్ గౌడ్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వీర ప్రతాప్ టోనీ ఎండి అనీఫ్ తాజుద్దీన్ మేదరి రాజా తాత వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా దయాకర్ రావు



**కల్లూరు, జూలై 22, ప్రభాతవార్త:**

సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా దామాల దయాకర్ రావు మధిరలో జరిగిన జిల్లా మహాసభలలో ఎంపికయ్యారు. గత నాలుగు సంవత్సరాల నుంచి సిపిఐ పార్టీలో ఉంటూ ప్రజా సంఘాలు, కార్మిక సమస్యలు ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పోరాటంతో గుర్తింపు రావడంతో ఆయనను జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎంపిక చేశారు. ఆయన ఎంపిక పట్ల మండల కార్మిక సంఘాలు సిపిఐ మండల పార్టీలతోపాటు కార్మిక సంఘాల బాధ్యులు జిల్లా జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు, కృష్ణ, రాజశేఖర్, మాధ,వ్ పలు సంఘాల బాధ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదములు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ప్రజల మధ్య కార్మిక సంఘాలలో పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.




# బిఆర్ఎస్ నుండి కాంగ్రెసులో చేరిక...

**- కాంగ్రెస్ తీర్థం తీసుకున్న సిద్ధారం గ్రామానికి చెందిన 80 మంది...**



**సత్తుపల్లి జూలై 22 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన 80 మంది ఆ పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. సిద్ధారం గ్రామం నుండి 80 మంది కాంగ్రెస్ పార్టీలో సేరటానికి రావడంతో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ వారికి స్వాగతం పలికి మూడు రంగుల కండువ కప్పి కాంగ్రెస్ పార్టీలోకిఆహ్వానించారు. సిద్ధారం గ్రామ కాంగ్రెస్ నాయకులు గోళ్లమూడి మధు బాబు, మట్టా చెన్నారావు, గోళ్లమూడి కృష్ణయ్య, కిన్నెర రాంబాబు ల ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ కు చెందిన వారు ఆ పార్టీకి రాజీనామా చేసి ఈ దిగువ తెలిపిన వారు కాంగ్రెస్ పార్టీ లోకి చేరి నారు. కొండా వినయ్, గద్దెల రామకృష్ణ, తడికమల్ల ప్రసాద్, గద్దెల బాలకృష్ణ, గోళ్లమూడి నరసింహా రావు తదితరులు 80 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వీరందరినీ సాదరంగా ఆహ్వానించి రాబోయే ఎన్నికల్లో పాత కొత్త అందరూ ఐకమత్యంగా ఉండి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని, తన భర్త డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, తాము మీకు ఎప్పుడు అందుబాటులో ఉండి మీ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని వారికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మండల, పట్టణ పట్టణ పార్టీ అధ్యక్షులు శివా వేణు, గాదె చెన్నారావు,సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి, కమల్ పాషా, సిద్ధారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో అప్పుల మంట

**కల్లూరు, జులై 22, ప్రభాతవార్త:**



కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వడ్డిస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు బిల్లులు వేతనాలు అందక అప్పులతో అవస్థలు పడుతున్నారు. మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత జిల్లా పరిషత్ పాఠశాలలకు సంబంధించిన బిల్లులు వేతనాలు 26 లక్షలు పైగా పెండింగ్ ఉండటంతో ఏజెన్సీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 155 వంటఏజెన్సీ కార్మికులు 66 పాఠశాలల్లో కార్మికులకు అందాల్సిన కోడిగుడ్డు బిల్లు వేతనాలు అందక అప్పుల భారంతో ఇబ్బందులు పడుతున్నారు. అసలే చాలీచాలని మెనూ చార్జీలు ఆపై బిల్లులు వేతనాలు ఆరు నెలలకు మూడు నెలలకు ప్రభుత్వం ఏజెన్సీ కార్మికులకు ఖాతాలలో జమ చేస్తున్నారు. వారి మెడలో ఉన్న పుస్తెలతాడులు బంగారం ఆభరణాలు తాకట్టు పెట్టి అప్పులు చేసి భోజనాలు వడ్డిస్తున్నారు. మీకు బిల్లులు వేతనాలు వచ్చినా రాకపోయినా మెనూ పాటించాల్సిందే అంటూ ఉపాధ్యాయులు ఒత్తిడి తేవడంతో అప్పులతో కొంతమంది ఏజెన్సీ కార్మికులు వదిలిపెట్టి వెళ్తున్నారు. బిల్లులు చెల్లించకపోవడంతో ఒకవైపు ఏజెన్సీ బారం మరోవైపు కుటుంబాల భారంతో అప్పులతో అష్ట కష్టాలు పడుతున్నారు. ప్రభుత్వం బిల్లులు వేతనాలు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు.

# విద్యార్థులను ఆకట్టుకుంటున్న గిరిజన మ్యూజియం

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్ రూపకల్పన అభినందనీయం**

**-గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు**






**భద్రాచలం, ప్రభాతవార్త :**

నేటి తరం గిరిజన బాల బాలికలకు తాతల కాలంలో ఆచరించిన గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు తెలుసుకునే విధంగా మ్యూజియం రూపకల్పన చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు అన్నారు. మంగళవారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను దుమ్ముగూడెం మండలంలోని కొత్తపల్లి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న బాలుర గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 600 మంది మరియు 24 మంది ఉపాధ్యాయులు సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్షుప్తంగా తిలకించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం బాల బాలికలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటి యొక్క చరిత్రను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తెలుగులో ముద్రించి ప్రదర్శించడం వలన విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగతమైందని, మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం విద్యార్థులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వాహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందని అన్నారు. పాఠశాలలకు మ్యూజియం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా అవకాశం కల్పించి విద్యార్థులకు ఆటవీడుపుగా ఇటువంటి సందేశాలు ఉన్న గిరిజన కళాఖండాలు చూపెట్టడం వలన వారిలో మేధాశక్తి పెరిగి గిరిజన సంస్కృతి సాంప్రదాయాల గురించి పూర్తిస్థాయిలో తెలుసు కుంటారని అలాగే పాతతరం గిరిజనులు వాడే పనిముట్లు, గిరిజన వంటకాలు చాలా అద్భుతంగా ఉన్నాయని అన్నారు. ఆదివాసి గిరిజనుల సంస్కృతి భాష మరియు గిరిజనుల వేషధారణ కనుమరుగు కాకుండా కోయ భాషను తాను నేర్చుకొని భాష యొక్క అంతర్యాన్ని గిరిజనులు మరిచిపోకుండా అందరూ ఆచరించే విధంగా ఆయన చేస్తున్న కృషికి మా పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రత్నం, నాగేశ్వరరావు, చెన్నారావు, శివ ప్రసాద్, రమేష్, నరేందర్ మ్యూజియం నిర్వాహకులు మాధవి, చలపతిరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సమస్యలు పరిష్కరించండి

**- రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్**

**- మంత్రులను కలిసిన ఎఐసిసి నాయకులు**

**కల్లూరు, జులై 22, ప్రభాతవార్త:**



క్రైస్తవ సమస్యల పరిష్కారం కొరకై తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ,సంక్షేమ దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్ తన బృందంతో కలిసి మంగళవారం మెమొరాండం అందజేశారు. క్రైస్తవులకు బరియల్ గ్రౌండ్, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని, బీసీసీ సర్టిఫికెట్ ఇవ్వాలని, నూతనంగా నిర్మించే చర్చలకు పర్మిషన్ ఇవ్వాలని, చర్చిలు నిర్మించుకొనుటకు ఆర్థిక సహాయం కొరకు పండ్ ఇవ్వాలని ఏఐసిసి నాయకులు వినతి పత్రంలో కోరారు.ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించి క్రైస్తవ సమస్యల పరిష్కారం కొరకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుపిసిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్ రాజు, ఎఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నాసి బాలరాజు, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, మండల అధ్యక్షుడు రెవరెండ్ ఎబినేజర్, ఎఐసిసి నాయకులు ఎం కేనడి రాజు,కే మేశక్ , కె రవి,జి జాన్, ఎం ఒనేసీము,యన్ సుందర్ రాజు పలువురు పాల్గొన్నారు.

# యువతి,యువకుడు ఆత్మహత్య

**కామేపల్లి, జూలై 22 ప్రభాతవార్త :**

యువతి, యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కామేపల్లి మండ ల పరిధిలోని ఓ గ్రామంలో మంగళవారం చోటు చేసుకున్నట్లు తెలిసింది. యువతి (21) ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా,యువకుడు (24) గ్రామం వెలుపల ఓ చెట్టుకు ఉరివేసు కొని ఆత్మహత్యాయ త్నానికి పాల్పడటంతో స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం అతన్ని ఖమ్మం వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.యువతి యువకుని ప్రేమ కు పెద్దల అంగీకారం లేక మనస్థాపం చెంది వారు ఆత్మ హత్యకు పాల్పడినట్లు తెలుస్తుంది.

# జిల్లాలో నేడు మంత్రి తుమ్మల, విద్యాశాఖ కార్యదర్శి పర్యటన

**కొత్తగూడెం, జూలై 22 - ప్రభాతవార్త:**

బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఉదయం 10 గంటలకు కొత్తగూడెం ఎర్త్ యూనివర్సిటీ క్యాంపస్, మెడికల్, ఇంజనీరింగ్ కాంప్లెక్స్ ను సందర్శించి అక్కడి వైస్ ఛాన్సులర్లతో సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. అనంతరం విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడున్నర గంటల వరకు శ్రీరామచంద్ర డిగ్రీ కళాశాలను పరిశీలించనున్నారు. అక్కడ నుండి కొత్తగూడెం భవిత కేంద్రం పరిశీలన అనంతరం ఆరున్నర గంటలకు కేజీబీవీ పాఠశాలలలో ఆకస్మిక తనిఖీ చేపట్టనున్నారు. అటు నుంచి బూర్గంపాడు టి జి ఆర్ జి ఐ ఎస్ లో పాఠశాల పరిశీలన, విద్యార్థులు, సిబ్బందితో సమీక్ష సమావేశం రాత్రి బస చేయనున్నారు.

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి**



**నేలకొండపల్లి, జూలై 22 ప్రభాతవార్త :**

2025 - 26 విద్యా సంవత్సరానికి గాను నేలకొండపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మంగళవారం స్థానిక విలేకరులకు తెలిపారు. కెమిస్ట్రీ , కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులలో ఒక్కో పోస్టు ఖాళీ ఉందన్నారు. పీజీ లో కనీసం 55శాతం (ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం) మార్కులు సాధించి ఉండాలని ఆమె అన్నారు. నెట్, స్లెట్, సెట్, పీహెచ్ డి కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. బోధన అనుభవం కలిగినవారు సర్వీస్ సర్టిఫికెట్ జతపరచాలని ఆమె చెప్పారు.. ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి చేసిన ధరఖాస్తుకు సంబంధిత సర్టిఫికెట్లను జతపరిచి ఈనెల 24వ తేదీ మధ్యాహ్నం 3 గంటల లోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందజేయాలని ఆమె తెలిపారు.




# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- నేలకొండపల్లి ఎంఈఓ బి.చలపతిరావు వెల్లడి**

**- ప్రభుత్వ పాఠశాలలకు వంట సామాగ్రి పంపిణీ చేసిన ఎంఈఓ**



**నేలకొండపల్లి, జూలై 22 ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు వెల్లడించారు. నేలకొండపల్లి మండలం లోని 49 ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజన నిమిత్తం అవసరమైన నూతన వంట సామాగ్రిని మంగళవారం నేలకొండపల్లి మండల వనరుల కేంద్రం నందు స్థానిక మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందచేసారు. ప్రభుత్వం ద్వారా ఒక్కో పాఠశాలకు వచ్చిన 10 కేజీల నుండి 15, 30, 50 కేజీల వరకు భోజనం ఉండ గలిగే సామర్థ్యం కలిగిన నాలుగు గిన్నెలతో పాటు ఒక స్టీల్ బేసిన్, స్టీల్ కంటైనర్, వాటర్ జగ్గు, అన్నం వడ్డించేందుకు అవసరమైన గంటేలు తదితర సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఆయన అందచేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ బి.చలపతిరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో వంట గదులు, వస్తువులతో పాటు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన చెప్పారు. ప్రస్తుత వర్షాకాలం సీజన్ వల్ల ఈగలు, దోమలు చేరి ఆహార సంబంధిత వస్తువులు కలుషితమయ్యే ప్రమాదం ఉన్నందున నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు సీజనల్ వ్యాధులకు గురికాకుండా పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అనంతు నరేందర్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు చేపడతాం

**- కూసుమంచి ఏడీఏ సతీష్ వెల్లడి**



**నేలకొండపల్లి, జూలై 22 ప్రభాతవార్త:**

ప్రైవేట్ డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు చేపడతామని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్ హెచ్చరించారు. మంగళవారం నేలకొండపల్లి మండలంలోని వివిద గ్రామాల లోని పలు ఎరువుల దుకాణాలు, సొసైటీలను కూసుమంచి సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్, స్థానిక మండల వ్యవసాయ అధికారి రాధ తనిఖీలు నిర్వహించారు. సొసైటీలలో ఎరువుల స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్, బిల్ బుక్కులు, ఇన్ వాయిస్ లను వారు పరిశీలించారు. స్టాక్ బోర్డు తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని, అన్ని కంపెనీలకు సంబంధించిన ఓ ఫారంలను ఇంక్లూడ్ చేసుకోవాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని చెప్పారు.

# హస్నాబాద్ ముత్యాలమ్మ చెరువు కట్ట మరమ్మతులు మరిచారా...?

**- సంవత్సరం గడుస్తున్న కనీసం మరమ్మతులు చేపట్టని ప్రభుత్వ యంత్రంగం!!**

**- బిఆర్ఎస్ మండల నాయకులు కొవ్వూరు సత్తిరెడ్డి**








**తిరుమలాయపాలెం, జులై 22(ప్రభాతవార్త):**

ప్రభుత్వ వైఫల్యమా? అధికారుల నిర్లక్ష్యమా? మండల పరిధిలోని హస్నాబాద్ ముత్యాలమ్మ చెరువు కరకట్ట మరమ్మతులు భారీ వర్షాలకు తెగి సుమారు సంవత్సరకలం అవుతున్న ఇంతవరకు చెరువు కరకట్ట మరమ్మతులు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యంగా భావిస్తున్నామని బిఆర్ఎస్ మండల నాయకులు కొవ్వూరు సత్తిరెడ్డి అన్నారు. తిరుమలయపాలెం మండలంలో గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో వచ్చిన భారీ వర్షాలకు హస్నాబాద్ చెరువు కట్ట పూర్తిగా తీరిపోయి అంతర్ జిల్లాలతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా సుమారు మూడు రోజులపాటు స్తంభించాయి, అట్టి మరమ్మతులను స్థానిక అధికారులు అప్పటికప్పుడు తాత్కాలికంగా గ్రానైట్ ఉపయోగం లేని రాళ్లతో నింపి మరమ్మతులను పునరుద్ధరించారు. కానీ మళ్లీ వర్షాలు మొదలవుతున్న, ఇంతవరకు పూర్తి స్థాయిలో హస్నాబాద్ ముత్యాలమ్మ చెరువు కట్ట మరమ్మతులు చేయకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ముత్యాలమ్మ చెరువు కింద సుమారు 200 ఎకరాల ఆయకట్టు ఉండగా చెరువు చెరువు కింద సాగు చేసే వరి పొలాలు నీటి నిలువ లేకపోవడంతో ప్రశాంతంగా మారుతుందని ఆయన ఆరోపిస్తున్నారు. సుమారు 18 ఎకరాల విస్తీర్ణంలో చెరువు నీటి నిల్వ ఉండగా వర్షాలు వస్తే అలుగు పోసే ప్రాంతం కూడా పూర్తిగా ధ్వంసం అయిందని వెంటనే స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించి చెరువు కట్ట మరమ్మతులు చేయించాలని ప్రజలు భావిస్తున్నారు. ఆయన పేర్కొన్నారు. దీనంతటి కారణం ప్రభుత్వ వైఫల్యం కంటే అధికారుల సిద్ధ శుద్ధి ఈ ప్రభుత్వంలో లేదని అర్థమవుతుందని వెంటనే అధికారులను యుద్ధ ప్రాతిపదికన మనుమతులు చేసే విధంగా ప్రభుత్వ యంత్రాంగానే కదిలించాలని ఆయన కోరారు.

# బాధిత కుటుంబాలకు పొంగులేటి ఆర్థిక సహాయం అందజేసిన ఎఎంసి చైర్మన్



**నేలకొండపల్లి, జూలై 22 ప్రభాతవార్త :**

నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన వారి మృతులను పురస్కరించుకుని మంగళవారం ఆయా కుటుంబాలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయంగా ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10 వేలు చొప్పున మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సూచనల మేరకు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య, మండల కాంగ్రెస్ నాయకులు మామిడి వెంకన్న, కడియాల శ్రీనివాసరావు, గరిడేపల్లి రామారావు, యడవల్లి సైదులు, ఎనికె జానికిరామయ్య, నగేష్, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూర నాగరాజు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, ఈవూరి శ్రీనివాసరెడ్డి, కడియాల నరేష్, మారగాని అంజయ్య, గోళ్ళ నాగేశ్వరావు, రాజారాంపేట పీఏసీఎస్ చైర్మన్ బాలాజీ, ఎఎంసి డైరెక్టర్ సీత్యా తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో ఏవో తనిఖీలు..



**కూసుమంచి, జులై 22 (ప్రభాతవార్త) :**

ఎరువులు, పురుగుమందుల దుకాణదారులు స్టాక్ బోర్డు, ధరల వివరాలు ఎప్పటికప్పుడు పట్టికలో పొందుపరిచి, రైతులకు కనిపించేలా నడుచుకోవాలని మండల వ్యవసాయాధికారిణి వాణి అన్నారు. మంగళవారం మండలంలోని కూసుమంచి, పాలేరు, నరసింహులగూడెం, చౌటపల్లి, జీళ్లచెరువు గ్రామాలలోని ఎరువుల దుకాణాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా డీలర్లనుద్దేశించి పలు సూచనలు చేశారు. ఎరువుల ధరలపట్టిక, నిలువ వివరాలను పట్టికరూపంలో ప్రతిరోజు సవరించి ప్రదర్శించాలన్నారు. ప్రారంభ నిల్వ, ముగింపు నిల్వ ఎప్పటికప్పుడు సమోదు చేయాలన్నారు. ఎరువుల విక్రయాలు ఈ పీవోఎస్ మిషన్ నుంచే జరపాలని సూచించారు. తప్పనిసరిగా యూరియా విక్రయాలను రైతువారీగా రిజిస్టర్ లో పొందుపరచాలని కోరారు. లైసెన్స్ లో ఓ ఫాములను పొందుపరచుకోవాలని తెలియజేశారు. యూరియాకు కృత్రిమ కొరత సృష్టించరాదని సూచించారు. ఈ సందర్భంగా ఆయా షాపులలో స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేశారు.

# బి.ఆర్.ఎస్.వి ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ




**నేలకొండపల్లి, జూలై 22 ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టు వలన తెలంగాణ రాష్ట్రంకు జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ బి.ఆర్.ఎస్ .వి విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను మంగళవారం నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.వి విద్యార్థి విభాగం నాయకులు బెల్లంకొండ గోపి, మాదాసు ఆదాం, కాసాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**భూ సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు**

**రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో నాణ్యమైన భోజనం అందేలా చర్యలు**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య లేకుండా చర్యలు**

**బ్లాక్ ప్లాంటేషన్ మొక్కల పెంపకానికి పటిష్ట కార్యాచరణ**

**ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై మంత్రులు నిర్వహించిన వీసి లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, జూలై 22, ప్రభాతవార్త**

ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర బీసీ, రవాణా శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు సీఎస్ కే. రామకృష్ణారావులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం సమీక్షి ంచారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం అమలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, వన మహోత్సవం వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై మంత్రులు వీడియో సమావేశం ద్వారా సమీక్షి స్తూ కలెక్టర్ లకు పలు సూచనలు జారీ చేశారు. ఆగస్టు 15 నాటికి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద జూలై నెలాఖరు నాటికి నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. 200 కోట్ల ప్రయాణాలు మహిళలు ఉచితంగా బస్సులలో చేసినందున బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్ డిపోలలో, 341 బస్ స్టేషన్లలో సంబరాలు ప్రత్యేక కార్యక్రమంలో నిర్వహించాలని రవాణా శాఖ మంత్రి పిలుపునిచ్చారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ..జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.కామేపల్లి, ఇల్లందు, సింగరేణి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక ఇబ్బంది ఉంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సత్తుపల్లి మండలానికి ముల్కలపల్లి నుంచి ఇసుక తెచ్చుకునేలా సమన్వయంతో పని చేస్తామని అన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్ జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఖమ్మం జిల్లాలో రెసిడెన్షియల్ విద్యా సంస్థలను మండల ప్రత్యేక అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి భోజనం నాణ్యత ను తనిఖీ చేయాలని అన్నారు. ఒక చెక్ లిస్ట్ ప్రకారం అక్కడ అందించే భోజనానికి మార్కులు అందించాలని, ప్రతి వారం ఈ తనిఖీలపై రివ్యూ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో ఎట్టి పరిస్థితులు బయట ఫుడ్ అనుమతించడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ భారతి పెండింగ్ దరఖాస్తులలో త్వరగా పరిష్కరించే వాటికి ప్రాధాన్యత కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మండలంలో ఏ రోజుకు ఎన్ని దరఖాస్తులు పరిష్కారం అవుతాయో షెడ్యూల్ తయారు చేయాలని, దీనిపై తహసిల్దార్ లతో ప్రత్యేకంగా వీసీ నిర్వహించాలని కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని కలెక్టర్, పీడీ హౌసింగ్ ను ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మినహాయించి మిగిలిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలని అన్నారు.



వన మహోత్సవం క్రింద జిల్లాలో గుర్తించిన బ్లాక్ ప్లాంటేషన్ స్థలాల లెవెలింగ్, గుంతల తవ్వకం పనులు, అవసరమైన మొక్కలు, స్థానిక ఎమ్మెల్యే,మంత్రి వర్యులచే మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నర్సరీలో ఉన్న ఎత్తైన మొక్కల లెక్కలు పక్కాగా తీయాలని అన్నారు. మన దగ్గర ఎన్ని ఎత్తైన మొక్కలు అందుబాటులో ఉన్నాయి, బయట నుంచి ఎంత ప్రొక్యూర్ చేసుకోవాలో రిపోర్ట్ అందించాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కోసం గుర్తించిన స్థలాలలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు.పౌర సరఫరాల శాఖలో గన్ని బ్యాగుల రికన్సీలేషన్ పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన రేషన్ కార్డుల పంపిణీకోసం మంత్రివర్యులు, స్థానిక నాయకుల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు, వైరా, సత్తుపల్లి కు నూతనంగా మంజూరైన ఐటిఐ ఏటీసీ కేంద్రాల నిర్మాణానికి అనువైన స్థలాల ఎంపిక పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, బిసి అభివృద్ధి అధికారి జి. జ్యోతి, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, డి.డబ్ల్యూ.ఓ. కె. రాంగోపాల్ రెడ్డి, కార్మిక శాఖ, అటవీ, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మోసాలు చేసేవారిని నమ్మకండి

**డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కళావతిబాయి**

**ఖమ్మం జూలై 22, ప్రభాతవార్త:**



జిల్లాలో కొంతమంది వ్యక్తులు, కొన్ని స్వచ్ఛంద సంస్థలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ లో పనిచేయుచున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆసుపత్రుల లో కాంట్రాక్ట్ , అవుట్ సోర్సి ంగ్ డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులను ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని అట్టి వ్యక్తులను, సంస్థలను నమ్మవద్దని, నమ్మి మోసపోవద్దని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి బాయి ఒక ప్రకటనలో తెలిపారు. ఒక వేళ ఖాళీగా వున్న పోస్టులను నింపితే, ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ అనుమతితో పేపర్ నోటిఫికేషన్ ఇచ్చి అన్ని నియమ నిబంధనలు పాటిస్తూ నియామకాలు జరుపుతామని ఆమె చెప్పారు. అంతే కాని కొంతమంది వ్యకులను, సంస్థలను నమ్మి ఆర్థికంగా నష్ట పోవద్దని, ఏదైనా పోస్టుల వివరాలు గురించి వైద్య ఆరోగ్య కార్యాలయంలో సంప్రదించి తెలుసుకోవాలని, అనవసరంగా మోసపోవద్దని ఆమె తెలిపారు.

## జూలై 29 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**3వ తరగతిలో ప్రవేశం కొరకు గిరిజన ఎరుకుల విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి**

**ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్**

**ఖమ్మం విద్యా విభాగం జూలై 22, ప్రభాతవార్త**

జూలై 29 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు 3వ తరగతిలో ఎరుకుల జనరల్ క్యాటగిరిలో ప్రవేశం కొరకు గిరిజన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 202526 సంవత్సరానికి ఖమ్మం జిల్లాకు చెందిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో అర్హులైన గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు 3వ తరగతిలో ఎరుకల జనరల్ క్యాటగిరిలో ఒక సీటు కేటాయించడం జరిగిందని, ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకొని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, జూలై 31న మధ్యాహ్నం 12 గంటలకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అధ్యక్షతన భద్రాచలం ఆఫీసు నందు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను లాటరీ పద్ధతిన ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఒక కుటుంబం నుంచి ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేయి విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతాల్లో లక్ష యాభై వేల రూపాయల లోపు ఉండాలని అన్నారు.దరఖాస్తుకు కుల, నివాస ధృవీకరణ పత్రం, గత సంవత్సరం చదివిన పాఠశాల స్టడీ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు జత చేయాలని, ఆసక్తి గలవారు జూలై 29 సాయంత్రం ఐదు గంటల లోపు ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం, రూమ్ నెంబర్ ఎస్ 30 సమీకృత జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నందు దరఖాస్తులను సమర్పించాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నీట మునిగిన పత్తి చేలు

**నేషనల్ హైవే కాంట్రాక్టర్ నిర్వాకం,పత్తి చేలకు ప్రాణగండం**

**ఇరిగేషన్ అధికారులు తప్పిదం....! నీట మునిగిన పత్తి చేలు**

**లబోదిబోమంటున్న రైతన్న**

**ప్రభాతవార్త ముదిగొండ**

ముదిగొండ.జాతీయ రహదారిపై పడిన వర్షపు నీళ్లు పత్తి చేలకు చేరి నీట మునిగి కాంట్రాక్టర్ నిర్వాకం,ఇరిగేషన్ అధికారుల తప్పిదం తో,పత్తి చేలకు ప్రాణగండంగా మారిన వైనం మండలపరిధిలో



వెంకటాపురంలో మంగళవారం జరిగింది.బాధిత రైతు వివరాల ప్రకారం..... వెంకటాపురం గ్రామానికి చెందిన కందుల భాస్కరరావు ఖరీఫ్ సీజన్లో జాతీయ రహదారి ఆనుకొని ఉన్న ఆరు ఎకరాలు,కౌలుకి తీసుకొని పత్తి పంట సాగు చేశారు.సోమ,మంగళవారాల్లో భారీగా కురిసిన వర్షంతో జాతీయ రహదారి పడిన వర్షపు వరద రోడ్డు ఆనుకొని ఉన్న పత్తి చేలోకి చేరి ఐదు ఎకరాలు నీట మునిగిందని,రైతు లబోదిబోమంటున్నాడు.గ్రామ సమీపాన ఎన్ఎస్పి కాలువ వద్ద నేషనల్ హైవే కాంట్రాక్టర్ నిర్మాణం చేసిన 24వ బ్రిడ్జికు యూటీ ఏర్పాటు చేసి నీళ్లు వెళ్లకుండా మూసివేయడంతో రహదారిపై పడిన వర్షపు నీళ్లన్నీ పత్తి పంటలోకి వస్తున్నాయని రైతు భాస్కరరావు ఆందోళన వ్యక్తం చేశారు.వర్షపు నీళ్లన్నీ పత్తి చేలో చేరటంతో పంట మునిగి దెబ్బతింటుందని రైతు భాస్కరరావు వాపోయారు. మరోపక్క రైతుల వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు గ్రామ సమీపన అండర్పాస్ ఇచ్చి అండర్పాస్ మొత్తం జలమయం చేసి,రైతుల పొలాలకు వెళ్లకుండా చేశారని ఆయన అక్రందన చెందారు.జాతీయ రహదారి నిర్మాణం ఈప్రాంత రైతులకు ఇబ్బంది తెచ్చి పెట్టిందని రైతు తెలిపారు.జాతీయ రహదారి కాంట్రాక్టర్ బ్రిడ్జి వద్ద మూసివేసి ఉన్న యూటీని ఓపెన్ చేస్తే రోడ్డుమీద పడిన వర్షపు నీళ్లన్నీ బయటికి వెళ్లిపోతాయని రైతు చెప్పారు.ఇరిగేషన్ అధికారులు,జాతీయ రహదారి కాంట్రాక్టర్,ఇంజనీరింగ్ అధికారులు పరిశీలన చేసి నేషనల్ హైవే పడిన వర్షపు నీళ్లను బయటికి వెళ్లేందుకు శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.లేనియెడల,ఈప్రాంత రైతుల పంట పొలాలన్నీ వర్షపు నీళ్లతో మునిగిపోతాయని రైతు భాస్కరరావు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు,ఆర్అండ్బి,ఎన్ఎస్పి ఉన్నతాధికారులు చొరవ తీసుకొని జాతీయ రహదారిపై పడిన వర్షపు నీళ్లను పంట పొలాల్లోకి వెళ్లకుండా చేయాలని,లేకపోతే రైతులందరూ రోడ్డెక్కుతామని రైతు భాస్కరరావు పేర్కొన్నారు.

## పాఠశాలలకు వంట పాత్రలు అందజేత

కారేపల్లి జూలై 22 ప్రభాతవార్త :



సింగరేణి మండలం పరిధిలోని వివిధ పాఠశాలలకు మధ్యాహ్న భోజనం తయారు చేసేందుకు సంబంధించిన వంట పాత్రలను మంగళవారం మండల విద్యాశాఖ అధికారి ఏం జయరాజ్ అందజేశారు సింగరేణి మండల గల 74 మధ్యాహ్నం భోజనం వండుతున్న పాఠశాలలకు గాను 49 పాఠశాలలకు మధ్యాహ్న భోజనం వండేందుకు వంట పాత్రలు వచ్చాయి. వంట పాత్రలను మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది..పలు పాఠశాలల్లో వంట పాత్రలు లేకమధ్యాహ్న భోజన కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పాత్రలు సక్రమంగా లేకపోవడంతో వంటలు రుచిగా ఉండడంలేదనే ఆరోపనలున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొత్త వంటపాత్రలు కొనుగోలు చేసేందుకు నిధులు మంజూరు చేసింది. కొత్తపాత్రలు మంజూరు చేయడంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మధ్యాహ్న భోజనం అందే అవకాశాలున్నాయని ఏజెన్సీ నిర్వాహకులు, పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు పేర్కొంటున్నారు. కాగా కొత్త వంట పాత్రల కొనుగోలులో సైతం ప్రభుత్వం కొన్నింటిని చేర్చింది. అన్నం కోసం ఒక స్టీల్ గిన్నె, కూరల కోసం ఒక వంటపాత్ర, సరుకుల కోసం కంటైనర్, వడ్డించేందుకు బకెట్, గరిటెలు అన్నింటినీ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సీఆర్పీలు ఎం ఐ ఎస్, సి సి ఓ, స్ట్రాంగ్ టీచర్లు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా మాసభను జయప్రదం చేయండి

కారేపల్లి,జూలై 22 ప్రభాతవార్త:



ఈనెల 24న వైరా పట్టణంలో జరగనున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా మహాసభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా నాయకులు తాత శ్రీనివాస్ రావు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో మహాసభ సన్నాహక సభ పై ఆయన మాట్లాడుతూ వైరాలో జరిగే జిల్లా మహాసభకు జిల్లా పరిధిలోనే ముగ్గురు మంత్రులతో పాటు, ఎమ్మెల్యేలు,ఎంపీలు,ఎమ్మెల్సీ లు హాజరవుతారని తెలిపారు.జిల్లా పరిధిలోనే సంఘం బాధ్యులు, మండల స్థాయి జర్నలిస్టులు ఈ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాసరావు కోరారు.మహాసభలలో అనేక జర్నలిస్టు సమస్యలపై పరిష్కారం కోసం తీర్మానాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని,ఈ మహాసభలలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.వైరా నియోజకవర్గ పరిధిలోనీ జర్నలిస్టులు సకాలంలో హాజరై విజయంతం చేయాలని కోరారు.ఈ సన్నాహక సమావేశంలో కారేపల్లి మండలానికి చెందిన జర్నలిస్టులు లక్ష్మీనారాయణ,వెంకటేశ్వర్లు,తేళ్ల శ్రీనివాసరావు, కొత్తూరు శ్రీనివాసరావు,బానోత్ బాలు నాయక్, ముక్క వెంకటేశ్వర్లు,జంగ నరేష్,చిన్ని ప్రవీణ్,శివ, ధారావత్ కళ్యాణ్,కేతిమాల సురేష్ తదితరులు హాజరయ్యారు.

## ఉచిత చేతి పంపులు ప్రారంబించిన రెవరెండ్ ఎనోస్

**- 1.75 లక్షలతో ఉచిత చేతి పంపులు ఏర్పాటు**

కొణిజర్ల జూలై 22 ప్రభాతవార్త:



మండల పరిధిలో పెద్దరామపురం, పల్లి పాడు గ్రామంలలో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ ఆధ్వర్యంలో ఏర్పటుచేసిన మంచినీటి చేతిపంపులను మంగళవారం సిడిఏ కార్యదర్శి,ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తెలియజేయటంతో ప్రజలు త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన వెంటనే స్పందించి సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ సంస్థ ద్వారా సుమారు 1 లక్షల 75 వేల రూపాయల విలువగల ఉచిత చేతిపంపులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకుగాను వారు చేసిన సహాయమును బట్టి గ్రామంలో చేతిపంపులను ఏర్పాటు చేయగ గ్రామస్తులు,నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని పూల మాలలతో ,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,కల్లూరు మండల అధ్యక్షులు రెవరెండ్ తెళ్ళ ఎబినేజర్, ప్రధాన కార్యదర్శి జాన్ పరంజ్యోతి,ఏఐసిసి నాయకులు నాచుముత్తు సందర్ రాజు,పాస్టర్ మేడి మేషక్,పౌలు,జకరయ్య,యోహన్, పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలు అమలు చేసి చిత్తశుద్ధిని చాటుకోవాలి

**- బిజెపి పార్లమెంట్ ఇంచార్జ్ జల్లారపు శ్రీను**

కామేపల్లి,జూలై 22 ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని మహబూబాబాద్ బిజెపి పార్లమెంట్ ఇంచార్జ్ జల్లారపు శీను,రాష్ట్ర ప్రబారీ మైనార్టీ కార్యదర్శి విమల్ జైన్,గిరిజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్యా శ్రీను నాయక్ డిమాండ్ చేశారు.కామేపల్లి మండల కేంద్రం లో బీజేపి పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీటీసీ ,జెడ్పీటీసీ,స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు జర్పుల రామారా వు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిం చాలని డిమాండ్ చేశారు. రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 17 నెలలు గడిచిందని గ్రామ పంచాయతీల అభివృద్ధి కుంటు పడిందని, వీధి లైట్లు లేవు,శానిటేషన్ లేదు,బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదు, ప్రతి గ్రామపంచాయతీ లో ట్రాక్టర్ ఉండి కూడా డిజిల్ కు డబ్బులు లేక ఊళ్లలో ఉన్న చెత్తను కూడా ఎత్తడం లేదని వారు ఆరోపించారు.ఈ కార్యక్ర మంలో సీనియర్ పార్టీ నాయ కులు పోలూరి రామచంద్ర య్య,వేముల వెంకటనారాయణ, ,బూత్ అధ్యక్షులు,మండల నాయకులు రాయల రమణయ్య,ధనియాకుల రామారావు,ఆంగోత్ భాస్కర్, ధారావతు బాలకృష్ణ,భాగవత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రెడ్డి గోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పసుపులేటి వీరబాబు

**- గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన పసుపులేటికి ఘన సత్కారం**

కామేపల్లి,జూలై 22 ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన పసుపులే టి వీరబాబు మంగళవారం కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం యూత్ కాంగ్రెస్ నాయకులు సన్నీ, కామేపల్లి మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దొడ్డ వేణు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు రమేష్, తోటకూరి శివయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు బోడ రాజేష్,నాగరాజు,మాజీ ఎంపీటీసీ లు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి,నల్లమోతు లక్ష్మయ్య,వీరబాబు,సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు,మార్కెట్ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్,యూత్ కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర రావు,ఉపేందర్ పాల్గొని గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులై బాధ్యతలు చేపట్టిన పసుపులేటి వీరబాబు ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## ఇల్లు ఇస్తామనిఖ మాట ఇచ్చినం... ఇల్లు ఇచ్చిఖమాట నిలుపుకున్నాం

**- పేదోళ్ల కలల సహకారం కాంగ్రెస్‌తోనే సుసాధ్యం**

**- కాంగ్రెస్ పార్టీ మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు మెదరి ప్రతాప్ (టోనీ)**

కారేపల్లి, జులై 22 ప్రభాతవార్త:



కారేపల్లి బీసీ కాలనీకి చెందిన రావుల రాఘవులు మూడేళ్ల కిందట 2022 వ సంవత్సరంలో కిడ్నీలు ఫెయిల్ అయ్యి మంచానికే పరిమితమై.. దిక్కు తోచని స్థితిలో ఇద్దరు ఆడపిల్లలు,వారి చదువులు కొనసాగేది ఎలా!ఉండటానికి ఇల్లు లేదు.కూలి నాలీ చేసుకుంటేనే పూటగడిచే దినస్థితిలో..మెరుగైన వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ఆ కుటుంబం వేధనకి గురవుతూ ఉన్నది.అలాంటి సమయంలో.. కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి టోనీ ఆ కుటుంబాన్ని పరామర్శించాడు భార్య రమాదేవి,వారి కూతుర్లు, కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చి,ఆర్థిక సాయం చేసి,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా తన వంతుగా కృషి చేస్తానని ఆరోజు మాట ఇచ్చాడు.సరిగ్గా మూడేళ్ల తర్వాత..కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారి సొంతింటి కల ను నిజం చేసేందుకు కృత నిశ్చయంతో శ్రీకారం చుట్టింది.అనుకున్నదే తడవుగా..అర్హులైన పేదవాళ్ళకి.. ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు ఇచ్చి వారి కుటుంబంలో సంతోషాలు విరజిమ్మేలా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ నాయకత్వంలో కల సహకారం చేసింది. మంగళవారం సింగరేణి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో.. బాధిత రావుల రమాదేవి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాను మేదరి టోనీ ప్రతాప్ చేతుల మీదుగా అందజేసి మాట నిలుపుకున్నారు.

## టీయూడబ్ల్యూజే ఐజేయు మహాసభను జయప్రదం చేయండి: పగడాల మధు

**- కొనిజర్లలో భారీ స్వాగత బ్యానర్ల ఏర్పాటు చేసిన జర్నలిస్టుల యూనియన్ నాయకులు**




**కొణిజర్ల జులై 22 ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలోని స్థానిక శాస్త్ర నగర్ లోని శ్రీ స్వామి అయ్యప్ప స్వామి దేవాలయ సమీపంలోని శబరి గార్డెన్ లో ఈ నెల 24న జరగనున్న టీయూడబ్ల్యూజే ఐజేయు ఖమ్మం జిల్లా నాలుగో మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం సీనియర్ జర్నలిస్ట్ పగడాల మధు,జిల్లా కౌన్సిల్ సభ్యులు మోటపోతుల బాబురావు సమక్షంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో వారు మంగళవారం మాట్లాడి పిలుపునిచ్చారు.ఈ మహాసభలకు పెద్ద ఎత్తున రాష్ట్ర మంత్రులు ఉన్నత అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు యూనియన్ రాష్ట్ర జిల్లా నేతలు పెద్ద ఎత్తున తరలిరానున్నట్లు వారు తెలియజేశారు.ఇందుకుగాను మండల కేంద్రమైన కొనిజర్లలో పెద్ద ఎత్తున ఖమ్మం సరిహద్దు గ్రామమైన తనికెళ్ల,కొనిజర్ల,పల్లిపాడు ప్రధాన కేంద్రాల్లో జాతీయ రహదారిపై మహాసభ జయప్రదం,స్వాగత బ్యానర్లను సంఘం యూనియన్ బాధితులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేయటం జరిగిందని వారు తెలియజేశారు.ఈ మహాసభలకు ప్రతి జర్నలిస్టు ప్రతి యూనియన్ నాయకుడు బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్క జర్నలిస్టును ఈ సభకు తరలించే విధంగా కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో గౌరవ పెద్దలు తాతా సుధాకర్,జర్నలిస్టులు ముత్తనబోయిన శ్రీనివాసరావు,తుమ్మలపల్లి మంగపతి రావు,పాపగంటి నాగేశ్వరరావు,కే రవికుమార్,కె రాము,షరీఫ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల కొరత సృష్టిస్తే డీలర్ల లైసెన్సులు రద్దు

కారేపల్లి జూలై 22 ప్రభాతవార్త :

ప్రస్తుత వ్యవసాయ సీజన్లో రైతులకు అందుబాటులో ఎరువులు ఉన్నాయని ఎవరైనా డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి బట్టు అశోక్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో గల ఎరువుల దుకాణాలను మంగళవారం ఏవో సిబ్బంది ఆకస్మిక తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఎరువుల డీలర్లు అందరూ విధిగా స్టాక్ బోర్డులను ఏర్పాటు చేసుకోవాలనితెలియజేశారు.. ప్రస్తుతానికి మండలంలో కావలసినంత ఎరువుల స్టాక్ ఉన్నదని వారు తెలియజేశారు. ఎవరైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. కొన్ని ప్రాంతాల్లో ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు ఎరువులు అమ్ముతున్నట్లు ప్రచారం జరిగిందని, ఎవరైనా ఎక్కువ ధరకు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.